ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 18, మార్చి 2023 16 పేజీలు


## రికార్డు స్థాయిలో పండితాపురం పశువుల సంత వేలం

### రూ.2.39 కోట్లకు సంతను కైవసం

### గతేడాదితో పోలిస్తే రూ.23.44లక్షలు అదనం



3లో...






## ఐదు మాసాలుగా అందని..

# వేతనాలు

ఖమ్మం, ప్రభాతవార్త:

గత ఐదు మాసాలుగా వేతనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. వాతపెట్టి వెన్న పూసిన తరహాలో వేతనాలను పెంచుతున్నట్లు తీం ' కబురు ఒకవైపు చెపుతూనే మరో వైపు గ్రామపంచాయతీ కార్మికులతో మల్టీపర్సస్ పేరుతో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు గ్రామ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన లోబడి విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. గత ఐదు మాసాలుగా ఖజా నాలో కాసులు ఉండి వేతనాలు చెల్లించకుండా అధికార యంత్రాంగం గ్రామపంచాయతీ ఖాతానాలను ఫ్రీజింగ్ చేసింది. గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు లేకపో వడంతో నిత్యం అప్పుల సుడిగుండంతో కాలం వెళ్లదీస్తున్నారు.

### ఆత్మహత్యలే శరణ్యమంటున్న జిపి కార్మికులు

### చోద్యం చూస్తున్న అధికారులు



2 లో..



2 లో..

## పామాయిల్ రైతుకి..

# సాంకేతిక సహకారం

**అశ్వారావుపేట రూరల్/అశ్వారావుపేట టౌన్ :** దేశీయ వంట నూనెల అవసరాలు పూర్తిగా తీరడానికి.,సాధ్యమైనంత తక్కువగా దిగుమతులమీద ఆధారపడుతూ.,ఈరంగంలో స్వయం సమృద్ధిని సాధించే దిశగా తెలంగాణా నూనెగింజల సమాఖ్య తనవంతు కృషి చేస్తున్నదని, టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అశ్వారావుపేటలోని పలు పామాయిల్ తోటలను పరిశీలించిన సందర్భంగా, తనను కలిసిన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు.

### పోడు భూముల్లోనూ విస్తరణకు సిద్ధం

### దేశీయ వంట నూనె అవసరాలు తీరేలా భవిష్యత్ ప్రణాళికలు

గతంతో పోల్చినప్పుడు.,2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో సగటున 12శాతానికి పైగా ఎడిబుల్ ఆయిల్ ఇంపోర్ట్స్ పెరిగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఎఐ) జారీచేసిన వివరాల ప్రకారం, మొన్న ఫిబ్రవరి చివరినాటికి 10.48లక్షల మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్ (సిపిఓ) ని విదేశాలనుంచి తెచ్చుకున్నట్లు వెల్లడవుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే గుర్తింపబడిన మొత్తం 40లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో, పామాయిల్ సాగుని సార్ధకం

# సుర్దేపల్లిలో తీవ్ర విషాదం

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి మృతి

### కన్నీరు మున్నీరుగా విలపించిన మృతురాలి బంధువులు, గ్రామస్తులు



2లో...

నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్తః

హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ సొంత కాళ్ళ మీద నిలబడిందన్న ఆశతో ఉన్న తల్లిదండ్రులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి మృతి కంటనీరు నింపింది. అగ్నిప్రమాదంలో కూతురు త్రివేణి మృతి చెందిందన్న సమాచారం తల్లిదండ్రులకు తీరని మనోవేదననే మిగిల్చింది. ఏడాదిలో కూతురుకు పెళ్ళి చేయాలనుకున్న ఆ తల్లిదండ్రులకు తీరని బాధని కల్గించింది. ఎంతో భవిష్యత్ ఉన్న త్రివేణి అర్ధాంతరంగా



16లో...

# మాతృ మరణాలను నివారించాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

# పాల్వంచలో నయా దందా

- డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్న వైనం
- ఆందోళన చెందుతున్న అధికారులు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు

పాల్వంచ క్రైం, ప్రభాతవార్త:

కులసంఘాల పేర్లతో సంఘాలను ఏర్పాటు చేసి అందులో నాయకులను నియమించుకొని తమ అనుచరులుగా మార్చి తమ కులం వారికి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మేముంటామంటూ చెప్తూ వారి నుంచి సెటిల్‌మెంట్‌ల రూపంలో




డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న వారు ఇప్పుడు కొత్త దందాకు తెరలేపారు. కేవలం ఒక సంఘమే కాదు... చాలా వరకు కుల సంఘాల వారి తీరు ఇదే అవుతోంది. ఎందుకంటే చిన్న చిన్న కారణాలను సైతం

2లో...

# ఐదు మాసాలుగా అందని వేతనాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇదిలా ఉండగా గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి నుండి పంపు డ్రైవర్లుగా, కారోబార్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మల్టీపర్పస్ పేరుతో మురికి కాలువలు, వీధులను శుభ్రం చేయడంతో పాటు గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి నుండి పంపు డ్రైవర్లుగా, కారోబార్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మల్టీపర్పస్ పేరుతో మురికి కాలువలు, వీధులను శుభ్రం చేయడంతో పాటు గ్రామపంచాయతీకి కేటాయించిన ట్రాక్టర్లను డ్రైవింగ్ చేయాలంటూ నిత్యం అధికారుల నుంచి ఒత్తిళ్లకు ఎదుర్కొంటున్నారు. వాస్తవంగా కారో బార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీ ఇంటి పన్నులు, నల్ల పన్నులు వసూళ్ళ చేయాల్సిన చేతులే మల్టీపర్పస్ నిబంధనల కింద ట్రాక్టర్లను తోలడంతోపాటు వీధిలో చెత్తను శుభ్రం చేస్తున్న సంఘటనలుగా ఉన్నాయి. వాస్తవంగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక అందుబాటులోనే కుటుంబ పోషణాలను నిమిత్తం దశాబ్ద కాలంగా గ్రామపంచాయతీల్లో నామమాత్రపు వేతనాలపై విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బంది అందరికీ ప్రతినెల రూ.8500 చొప్పున వేతనాలు చెల్లించాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఫలితంగా వెట్టి చాకిరి నడుమ దశాబ్దల తరబడి నామమాత్రము వేతనాలపై విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జీవితాల్లో వెలుగు రేఖలు నిండిన వాతావరణం కనిపించింది. వాస్తవంగా గ్రామపంచాయతీ వీధులను, మురికి కాలువలను శుభ్రం చేసే కార్మికులతో పాటు పంపు డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు సైతం పారిశుధ్య పనులను నిర్వహించక తప్పడం లేదు. ఇంత దయనీయ జీవితాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా గ్రామపంచాయతీ ఖాతాలను సంబంధిత అధికారులు ఇటీవల ఫ్రీజింగ్ చేశారు. ఫలితంగా గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబ పోషణ నిమిత్తం నిత్యవసర సరుకులను కొనుగోలు చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేక గత ఐదు మాసాలుగా హరిగోసలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెట్టిచాకిరి నడమ విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఏనెలకు ఆ నెల వేతనాలు చెల్లించి వారికి ఏ మేరకు భరోసా కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

# పామాయిల్ రైతుకి సాంకేతిక సహకారం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసుకుంటే, ఎన్ని లక్షల డాలర్ల విదేశీమారక ద్రవ్యం ఆదాఅయిఉండేదో మనమంతా ఆలోచించాలని ఛైర్మెన్ అభిప్రాయపడ్డారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్, వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డిల నేతృత్వంలో మన నూనెగింజల సమాఖ్య అడుగులు వేస్తున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకి అనుకూలంగా ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ.,సంపూర్ణవిస్తరణ పూర్తి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విషయాన్ని పునరుద్ఘటించారు. దీని విషయంలో ఎక్కడా రాజీపడటంలేదన్నారు. తాను ఛైర్మెన్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన తరువాత నాటిన లేతతోటల్లో 80శాతానికి పైగా ఫలసాయం మొదలయిందని, ఈ విభాగపు రైతాంగమంతా శ్రద్ధాసక్తులతో పెంపకంమీద దృష్టిసారించినందున నిర్ణీత సమయానికల్లా ఈల్డింగ్స్ చేతికందుతుండటం తనకు సంతోషంగా ఉన్నదన్నారు. ప్రభుత్వం అతి త్వరలో తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల ఎకరాలకు పైగా పోడుకి పట్టాలిస్తున్నదని, ఇందులో సింహభాగం, పామాయిల్ సాగుకి అన్నివిధాలా అనుకూలమన్నారు. అందువల్ల ఈ ప్రాంతాల్లోకూడా పెద్దఎత్తున విస్తరణ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సీడ్‌లింగ్స్-డ్రిప్-ఇన్‌పుట్ సబ్సిడీలను సకాలంలో విడుదల చేయడం వల్లనే ఈ ప్రగతి సాధ్యమైందని, అందుకు ప్రభుత్వానికి తాను ప్రత్యేకంగా ధన్యవాదాలర్పిస్తున్నానన్నారు.

**పామాయిల్ రైతుకు సాంకేతిక సహకారం :**

రైతుకు కేవలం మొక్కలు ఇచ్చేసి ఫెడరేషన్ పని అయిపోయిందని అనుకోకుండా, తదనంతర సమస్త సాంకేతిక సహకారాన్ని వారికి సమకూర్చేందుకు వినూత్న పద్ధతులను ఆచరణలోకి తీసుకురాబోతున్నామని రెడ్డి వివరించారు. మొక్కలు నాటే దశనుంచి హార్వెస్టింగ్ వరకూ సమాఖ్య సలహాలు సూచనలు అందుతాయన్నారు. నాటిన తొలి ఏడాది వరకూ మాత్రమే ప్రధాన పంటను డామినేట్ చేసే ఏదేని అంతర్‌పంటలు వేయాలని, ఆ తరువాత పామాయిల్ మొక్కలకు పోటీ కాని వాటిమీదనే దృష్టిపెడితే, నాటిన తరువాత నాలుగైదేళ్ళ కాలపరిమితిలో గరిష్ఠ పంటను తీయవచ్చన్నారు. పిల్లిపెసర, ఆలచంద, మినుము, బూడిద-తీపి గుమ్మడి, వేరు శనగ వంటి పంటలకే ప్రాధాన్యత ఇస్తే మంచిదని, ఆకులు ఎంతవరకూ నూలకు అభిముఖంగా వాలితే అంతవరకూ దున్నకుండా వదిలేయడం చాలా ముఖ్యమని, దీనివల్ల వేరు వ్యవస్థ పటిష్ఠమై, చెట్టు పెరుగుదల బాగుంటుందని ఆయన వివరించారు. ఈ జాగ్రత్తల వల్ల మొదలు కూడా (ట్రంక్) బలీయమై నాణ్యమైన దిగుబడులు చేతికందుతాయని అన్నారు. నాటాక ఏడాది తరువాత కూడా పామాయిల్ చెట్లకు మించిపోయే అంతర్‌పంటలు వేసి, ఆయిల్‌పాం ఆకులను తాళ్లతో కట్టేసే అలవాటుని రైతాంగం దూరం పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఫీల్డ్ ఆఫీసర్లకు కూడా దీనిపై సూచనలు చేశారు. తరచూ సందర్శిస్తూ తెలియని రైతులెవరైనా ఉంటే, వారికి ఈ విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లోని పలుప్రాంతాల సాయిల్స్ లో బోరాన్-మెగ్నీషియం డెఫిషెన్సీ కనిపిస్తున్నదని, ఎప్పటికప్పుడు ఈ లోటు రాకుండా చూడాలన్నారు. తెల్లదోమ నివారణలో కూడా శ్రద్ధ వహించాలని, రైతాంగానికి ఎప్పటికప్పుడు ఏ సలహా కావాలన్నా తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని రామకృష్ణారెడ్డి వెల్లడించారు. అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ ఆకుల .బాలకృష్ణ, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కల్యాణ్, ఇతర సిబ్బంది రాధాకృష్ణ, అశోక్, అప్పారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనేకమంది రైతులకు సలహాలు సూచనలు అందజేశారు.

# పొంగులేటి అనుచరులపై మేయర్ ఫైర్

## కళ్లులేని కబోదుల్లా మాట్లాడుతున్నారంటూ విమర్శ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

పొంగులేటి అనుచరులపై నగర మేయర్ పొనుకొల్లు నీరజ ఫైర్ అయ్యారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్పొరేటర్లపై, ఖమ్మం అభివృద్ధిపై పొంగులేటి అనుచరులు కళ్లు లేని కబోదుల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు, మంత్రి అజయ్ కుమార్‌ను విమర్శించేస్థాయి లేదని అన్నారు. మంత్రి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని ఐటీ హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లకారం సుందరీకరణ, గోళ్లపాడు పార్కుల సుందరీకరణ వంటి అంశాలు మీ కనులకు కనబడటం లేదా అని విమర్శించారు. ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని విమర్శించారు.



# మహిళల డిజిటల్ భాగస్వామ్యాన్ని మెరుగుపరచాలి : కలెక్టర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

అన్ని వృత్తులలో మహిళల డిజిటల్ భాగస్వామ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ విన్(విమెన్ ఇన్‌క్లూజీవ్ నెట్ వర్క్) హన్మకొండలోని ఎన్ఐటి సెమినార్ హాల్స్‌లో కాంప్లెక్స్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ విన్ ఉమెన్ ఇన్‌క్లూటీవ్ నెట్‌వర్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రదేశాలలో కొనసాగుతున్న లింగ అంతరం యొక్క సూక్ష్మ విశ్లేషణను కోరారు. వరంగల్ జిల్లాలో అధికారంలో మహిళల ప్రాతినిధ్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సైన్సెస్, హ్యూమానిటీస్‌లో మహిళలు అనుకూలమైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొ. ఎన్.వీ.రమణారావు, ప్రొ.సుజాత, డా. శాంతతౌటం, డా.శైలజా, డా.కే.మాధవి తదితరులు పాల్గొన్నారు.




# సుర్దేపల్లిలో తీవ్ర విషాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దమ్మాయి త్రివేణి (22) బిటెక్ పూర్తి అవ్వడంతో గత ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా పని చేస్తోంది. తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారైనప్పటికి ఇద్దరు ఆడపిల్లలను కష్టపడి చదివించారు. హైదరాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో త్రివేణి అద్దెకు ఉంటూ ప్రతి రోజు ఆఫీసుకు వెళ్ళి వస్తుంటుంది. అయితే, గత గురువారం స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో మృతి చెందిన ఆరుగురిలో సుర్దేపల్లి గ్రామంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని త్రివేణి ఒకరు. తమ కుమార్తె త్రివేణి మృతి చెందిందన్న సమాచారంతో తల్లిదండ్రులు రామారావు, రమణమ్మ బోరున విలపించారు. ఎన్నో కష్టాలు పడి తమ కూతురిని ఉన్నత చదువులు చదివించామని, ఉద్యోగం చేస్తూ ఆనందంగా ఉన్న సమయంలో ఇలా జరగటంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్ళి చేస్తామంటే మరొక ఏడాది తర్వాత చేసుకుంటానని చెప్పిన త్రివేణి అర్ధాంతరంగా మృతి చెందంతో నాయనమ్మ నర్సమ్మ గుండెలు అవిసేలా రోదిసో ంది. తమ కళ్ళ ముందే ఎదిగిన త్రివేణి ఎన్నో కలలతో హైదరాబాద్‌కు వెళ్ళి మృత్యువాత పడటంతో సుర్దేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పాల్వంచలో నయా దందా...

భూతద్దంలో చూపిస్తూ సోషల్ మీడియాల్లో పోస్టులు పెట్టి , ఆందో ళనలు చేపట్టి సదరు అధికారి, ఇతర వ్యాక్తుల నుంచి భారీగానే దండుకుం టున్న విషయం అందరికి తెలిసిందే. ఏదో తమ కులం వారికి అన్యాయం జరిగిపోయిందంటూ చెప్పుకొని అసలు సదరు అధికారుల తప్పులేమీ లేకపోయినా కానీ కావాలని రాద్దాంతం చేస్తున్నారు... ఇక చేసేదేమీ లేక ఈ జిద్దు మనకెందుకులే అనుకొని సదరు అధికారులు, కాంట్రాక్టర్లు సైతం ఎంతో కొంత ఇచ్చి దులుపుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన కుల సంఘాల వారు మాత్రం కొత్త దందాకు తెరలేపారు... ఇప్పుడు ఏకంగా లక్షల్లోనే డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వకపోతే చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు. ఇలాంటి కోవకే చెందినదిపాల్వంచపట్టణంలోతాజాగాజరిగిన విషయం ఇది.

పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో జాతీయ నాయకుడి విగ్రహాన్ని నెలకొల్పేందుకు చందా ఇవ్వాలని కాంట్రాక్టర్లను బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై గురువారం కేసు నమోదైంది. పాల్వంచ కేంద్రంగా ఇది రూపుదిద్దుకుంది. గతంలో చందాల వసూళ్ళ గౌరవప్రదంగా ఉండేది ప్రస్తుతం బ్లాక్‌మెయిలింగ్ చేసే స్థాయికి ఎదిగింది. పాల్వంచలో ఈ నయా దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. స్థానిక కేటీపీఎస్ కర్మాగారంలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న దండోరా శ్రీను, టీడీపీ నాయకుడు కత్తి శ్రీను మరో పది మంది అనుచరులతో పట్టణంలోని కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు అధికారుల వద్ద నుంచి జాతీయ నాయకుడి విగ్రహం ఏర్పాటు చేసేది ఉందని, అదంతా తన నేతృత్వంలోనే జరుగుతుందని, డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓ కాంట్రాక్టర్ చందా ఇచ్చేందుకు నిరాకరించడంతో అతనిని భయభ్రాంతులకు గురిచేసూనత బెదిరించారు. ఈ క్రమంలో కాల్ రికార్డు చేరసిన సదరు కాంట్రాక్టర్ పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ అదనపు ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

కేటీపీఎస్ ఉద్యోగి దండోరా శ్రీను, మరికొందరు వ్యక్తులు బాబుజగ్జీవన్ రాం కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నాము దానికోసం డబ్బులు ఇవ్వాలని చేసిన బెదిరింపుల విషయమై పాల్వంచ పట్టణ పోలీసులకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు కాపీలోని వివరాలిలా ఉన్నాయి... నేను అనగా బొమ్మిశెట్టి పూర్ణ చందర్, తండ్రి వెంకటేశ్వరరావు. పాల్వంచలో నివాసం ఉంటున్నాను. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు, జూనియర్ కాలేజీలకు కోడిగుడ్లు, చికెన్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం నుంచి టెండర్ పొంది ఉన్నాను. ఈ నెల 14వ తేదీన ఉదయం 11.16 గంటలకు 8328203919 ఫోన్ నంబర్ నుంచి దండోరా శ్రీను, కత్తి శ్రీను ఇరువురు ఫోన్ చేసి నన్ను ఎస్సీ హాస్టల్స్‌కు కోడిగుడ్లు సప్లై చేస్తున్నానని. మా కుల సంఘం తరపున పోలీస్ స్టేషన్ ఎదురుగా బాబు జగ్జీవన్ రాం గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నాము అని డబ్బులు ఇవ్వాలని నన్ను బెదిరిస్తున్నారు. ఎస్సీ హాస్టల్ కాంట్రాక్టర్స్ అందరినీ డబ్బులు అడుగుతున్నాము. కాంట్రాక్టర్స్ డబ్బులు ఇవ్వకపోతే మీ సంగతి చూస్తాం. మా దళిత హాస్టల్స్‌లో టెండర్లు వేయ దానికి మీరు ఎవరు అని బెదిరించగా... మేము అందరం ప్రభుత్వం నుంచి టెండర్ పొంది పారదర్శకంగా సరఫరా చేస్తుంటే నీకు ఎందుకు డబ్బులు ఇవ్వాలని నేను అతనితో అనగా... నీవు డబ్బులు ఎలా ఇవ్వవో నీ సంగతి చూస్తాము... అని ఎస్సీ హాస్టల్‌కు సప్లై చేస్తూ మేము అడిగిన డబ్బులు ఇవ్వకుంటే ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ్ల శ్రీను గారితో ఫోన్ చేయిస్తాం. హాస్టల్ నిర్వాహకులపై ఒత్తిడి తీసుకొచ్చి నీ సంగతి చూస్తాం. నువ్వు ఇక ముందు టెండర్లు ఎలా వేస్తావో చూస్తాం అని బెదిరింపులకు పాల్పడు తున్నారు. వారు నన్ను ఫోన్‌లో బెదిరించినటువంటి విషయాన్ని నేను రికార్డింగ్ చేశాను. వారు నన్ను బెదిరించిన విధానిన్న చూస్తే నన్ను చంపుతారేమోనని నాయకు భయంగా ఉంది. వారి వల్ల నాకు ప్రాణహాని ఉంది. కావున నాకు రక్షణ కల్పించగలరు. నాకు ఫోన్ చేయడానికి ముందు మా షాప్ దగ్గరకు వెళ్లి నన్ను కించపరిచే విధంగా పరుష పదజాలంతో దూషించారు. నేను వ్యాపార రీత్యా అందుబాటులో లేనందున ఫిర్యాదు చేసేందుకు ఆలస్యం జరిగింది. కావున నా యందు దయ ఉంచి తగు విచారణ చేసి వారిపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని మనవి.

# రికార్డు స్థాయిలో పండితాపురం పశువుల సంత వేలం

**రికార్డు స్థాయిలో పండితాపురం పశువుల సంత వేలం**

**రూ.2.39 కోట్లకు సంతను కైవసం చేసుకున్న ధారావత్ నాగేశ్వరరావు**

**గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది రూ.23.44 లక్షలు అదనంగా పంచాయితీకి ఆదాయం**

**వేలంను పర్యవేక్షించిన జడ్పీ సిఇవో వివి అప్పారావు, పోలీసుల భారీ బందోబస్తు**







**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత వేలంను శుక్రవారం సంత ఆవరణంలో పోలీస్ బందోబస్తు నడుమ నిర్వహించారు. రికార్డ్ స్థాయిలో రూ.2,39,50,000లకు అబ్బాస్‌పురం తండాకు చెందిన ధారావత్ నాగేశ్వరరావు సంతను వేలం పాటలో కైవసం చేసుకున్నాడు. గత ఏడాది రూ.2,16,06,000లకు వేలం పలికింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.23,44,000లక్షలు అదనంగా పంచాయితీకి ఆదాయం లభించింది. మొత్తం పాటలో 7గురు పాటదారులు ధారావత్ నాగేశ్వరావు, భూక్యా వీరన్న, భూక్యా నాగేంద్రబాబునాయక్, బానోత్ శంకర్, ధారావత్ సందీప్, భూక్యా రామకృష్ణ, ధారావత్ ఉపేందర్ పాల్గొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,16,06,000లతో వేలం ప్రక్రియ ప్రారంభం కాగా ప్రధానంగా ధారావత్ నాగేశ్వరరావు, భూక్యా వీరన్నల మధ్యనే పాట పోటాపోటీగా సాగింది. ధారావత్ నాగేశ్వరావు అత్యధికంగా పాడి సంతను కైవసం చేసుకున్నారు. వేలం ప్రక్రియను జడ్పీ సీఈవో వివి అప్పారావు పర్యవేక్షించారు. ఈ వేలం కార్యక్రమంలో సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్, ఖమ్మం, కల్లూరు డీఎల్‌పీవోలు పుల్లా రావు, ప్రభాకర్‌రావు, కారేపల్లి, రఘునాథపాలెం ఎంపీవోలు రాజారావు, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ, ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, జెపిఎస్‌లు పెండ్ర అనిల్‌కుమార్, సురేష్, రమేష్, రాజేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నీరుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సింగరేణి రూరల్ సిఐ నూనె వెంకటేశ్వర్లు, కామేపల్లి, కారేపల్లి ఎస్సైలు అన్నం కిరణ్ కుమార్, వి. రామారావు సారథ్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వేలంలో సంతను నాగేశ్వరావు దక్కించుకోవడంతో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్‌నాయక్, వడియాల కృష్ణారెడ్డి, ధనియాకుల మాధవరావుల సారథ్యంలో ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందోత్సాహంతో టపాసులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. సంత సమగ్ర అభివృద్ధికి, మెరుగైన మౌళిక సదుపాయాలకల్పనకు విశేష కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిబంధనల మేరకు సంతను నిర్వహించడం జరుగుతుందని, పంచాయతీ నిబంధనల మేరకు వాయిదాల సొమ్మును కూడా విధిగా చెల్లించడం జరుగుతుందని వేలంలో సంతను దక్కించుకున్న నాగేశ్వరావు తెలిపారు.

# పేదల కళ్ళల్లో ఆనందం కోసమే కంటి వెలుగు



**చింతకాని, మార్చి 17, (ప్రభాతవార్త) :** పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడం జరిగిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన 2వ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరంలో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలేవ్వరు కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన నాదెండ్ల జయరాజుకి దళిత బంధు ద్వారా మంజూరైన దయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేళ్ళూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు పరసగాని తిరుపతి, కిషోర్, ఎంపీపీ కొపూరి పూర్ణయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకటరాములు, షేక్ మదర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా సమస్యలకు టోల్ ఫ్రీ

**కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ నందం శ్రీనివాసులు**

**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలంలో భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగినా, స్తంభాలు విరిగిన వెంటనే సమీప సబ్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం తెలియజేయాలని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ నందం శ్రీనివాసులు శుక్రవారం ప్రజలను కోరారు. కామేపల్లి సబ్ స్టేషన్ 9492462242, కొత్త లింగాల 9491075319, ముచ్చెర్ల 7382633843, పొన్నెకల్ 8332989180, టోల్ ఫ్రీ 18004250028 - 1912 నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం

**నడికూడ, (ప్రభాతవార్త):** నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి కార్యక్రమంలో పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాసచారి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తూ కరపత్రాలను పంచారు. తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. రాబోయే రోజుల్లో పరకాల నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కార్యక్రమాలు రూపొందించామని గన్నోజు శ్రీనివాసచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్కం ప్రకాష్, దయ్యాల చంద్రమౌళి, గంగబోయిన రవిందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** పండితాపురం గ్రామానికి చెందిన పందుల రామ్మూర్తి, నాగమణి దంపతుల కుమార్తె యమున, భాస్కర్‌ల వివాహం కొత్త లింగాల లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్త లింగాల గ్రామానికి చెందిన వరుని తల్లిదండ్రులను, వధువు తల్లిదండ్రులను మల్లిబాబు యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల అన్నపూర్ణమ్మ, మేకల నాగలక్ష్మీ, పోతనబోయిన రామ్మూర్తి, కాంపాటి చంద్రకళ, బండి ఉపేందర్, రాయల నాగశంకర్, భూక్యా రవి, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత



**నేలకొండపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** జిల్లా సరిహద్దులోని పైనంపల్లి గ్రామం నుంచి సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంకు శుక్రవారం బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ళ ప్రభుత్వ రేషన్ బియ్యంను పైనంపల్లి బ్రిడ్జి వద్ద నేలకొండపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. కూసుమంచికి చెందిన బొలేరో వాహనంను పైనంపల్లికి తీసుకు వచ్చి కోదాడలోని కోళ్ళ ఫారమ్‌కు 22 క్వింటాళ్ళ (50 బస్తాలు) రేషన్ బియ్యంను బాలస్వామి అనే వ్యక్తి లోడింగ్ చేయించి పంపుతుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఈ ఆకస్మిక దాడి చేసారు. పట్టుబడిన రేషన్ బియ్యం సమాచారంను పోలీసులు సివిల్ సప్లయ్స్ అధికారులకు చెప్పారు. దీంతో సివిల్ సప్లయ్స్ డిటి నిస్సార్ అహ్మద్, ఆర్ఐ మధుసూదనరావు పోలీసు స్టేషన్‌కు చేరుకుని పట్టుబడిన రేషన్ బియ్యంను విచారణ జరిపి కేసు నమోదు చేసారు. సదరు రేషన్ బియ్యంను వారు స్థానిక రేషన్ డీలర్‌కు అప్పగించారు.

## ప్రమాదాన్ని నిలువరించిన అగ్ని సిబ్బంది



**మధిర, మార్చి 17, (ప్రభాతవార్త) :** ఓవర్ లోడ్‌తో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ శుక్రవారం ఆకస్మాత్తుగా మంటలు అంటుకొని కాలిపోవటాన్ని గమనించిన ఫైర్ సిబ్బంది ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో సకాలంలో వెళ్ళి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఫైర్ సిబ్బంది అనంత వెంకటరామిరెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీనులు అత్యంత చాకచక్యంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేసి విజయవంతం అయ్యారని ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బందిని కాలనీవాసులు అభినందించారు.

## మొక్కజొన్న పంట రైతులను ఆదుకోవాలి



**చింతకాని, మార్చి 17, (ప్రభాతవార్త) :** గురువారం కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. నర్సింహాపురం గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటలను వారు పరిశీలించారు. గురువారం సాయంత్రం కురిసిన గాలితో కూడిన అకాల వర్షం వలన మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని చింతకాని మండల పరిధిలో రబీ సీజన్‌లో 25వేల ఎకరాలు రైతులు మొక్కజొన్న పంట వేశారని నిన్న కురిసిన అకాల వర్షంతో మండలంలో సుమారు 4 నుండి 6వేల ఎకరాలు నేలమట్టమయ్యాయని, దీనివల్ల మొక్కజొన్న పంట వేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.




# జనచైతన్య యాత్రకు విస్తృత ప్రచారం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలపై మోపుతున్న బారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు భద్రాచలం పట్టణంలో ఆ పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం 20 వార్డులలో ఆ వార్డు కమిటీల ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర పోస్టర్లు కరపత్రాలు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీన భద్రాచలం పట్టణానికి జనచైతన్య యాత్ర చేరుకుంటుందని తెలియజేశారు. భద్రాచలం సరిహద్దు ప్రాంతమైన కన్నాయిగూడెం నుండి 500 మోటార్ సైకిల్‌తో జనచైతన్య యాత్రకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్




సెంటర్‌లో జరిగే భారీ బహిరంగ సభకి విస్తృత జన సమీకరణ చేస్తున్నట్లు వారు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం తలపెట్టిన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత పట్టణంలో ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మతోన్మాద బిజెపిని భద్రాచలం ఏజెన్సీలో అడుగుపెట్టనీయకుండా ఉండేందుకు సిపిఎం సర్వశక్తులని వడ్డీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, ఎర్రశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, యన్ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు బెల్లకొండ కుసుమ, డి.సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## ఈ 19న పుష్కర తీర్ధ యాత్ర

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచల క్షేత్రము నందు 23.03.2023 నుండి 05.04.23 వరకు జరుగునున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవములలో భాగంగా 31.03.2023 ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీ స్వామి వారి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవము నిమిత్తం దేశంలోని పవిత్ర సముద్ర, నదీ, పుష్కరణిల జలాలను సేకరించుటకు వైదిక సిబ్బందిని నలు దిక్కులకు పంపడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తీర్ధ జలములను 19వ తేదీన ఆదివారం భద్రాచలంకు తెచ్చుచున్నందున, సదరు తేదీన ఉదయం 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయం(బ్రిడ్జిపాయింట్) వద్ద నుండి ప్రధాన ఆలయమునకు మేళ, తాళములతో ఊరేగింపు పుష్కర తీర్ధ యాత్రగా అత్యంత వైభవంగా నిర్వహించబడునని కావున, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి కృపా కటాక్షములకు పాత్రులు కావలసినదిగా కోరారు.

## జిల్లా ఎస్పీని ఆహ్వానించిన సాయిబాబా ఆలయ కమిటీ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సాయిబాబా సేవా సమితి ఆలయ కమిటీ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జి.వినీత్‌ని కలిసారని ఆలయ అద్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉగాది పర్వదినం రోజు భద్రాచలం శ్రీ సాయిబాబా వారికి భక్తుల విరాళాల ద్వారా తయారు చేయించిన స్వర్ణ రుద్రాక్షమాలను శ్రీ సాయిబాబా వారికి అలంకరించుటకు సతీసమేతంగా రావాలని ఆలయ కమిటీ వారిని కోరారు. వారు సంతోసంగా స్పందించి తప్పక వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఆర్.ఎస్. ప్రవీణ్ అరెస్టుకు నిరసన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దుమ్ముగూడెం మండల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ములకపాడు గ్రామం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ములకపాడు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి ఆ పార్టీ మండల కో.కన్వీనర్ కంచెర్ల సింహాద్రి మాట్లాడుతూ .. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ శాంతియుతంగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను తెలంగాణ ప్రభుత్వం కుట్ర పూరితంగా భగ్నం చేసి హౌస్ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే గ్రూప్ 1 ప్రిలీమ్స్, డీఏవో, ఏఈ పరీక్షలను ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన అన్నారు. తెలంగాణలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి దక్కాలంటే బహుజన సమాజ్ పార్టీని ప్రజలు ఆధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పొడుతూరి రవీంద్రప్రసాద్, మండల కార్యదర్శి కనుకు సాగర్, సోందె వెంకటరాజు, భూపతికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 23 మంది విద్యార్థులు గైర్హాజరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంగ్లీష్ పరీక్షలు 23 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు పరీక్షల ఛీఫ్ సూపరిడెంటెండ్ ఎల్.వెంకటేశ్వర్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్ కే.గరుడాచలం విలేకర్లకు తెలిపారు. మొత్తం 273 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 23 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్ పరీక్షల కమిటీ బృందం పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. బృందంలోని సభ్యులు డీఐఈవో బి.సులోచనరాణి, యూసఫ్, సుధాకర్‌రెడ్డిలు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చేసిన ఏర్పాట్లు త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్, తదితర సదుపాయాల గురించి ఛీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, తడిసిన ప్రతి గింజను, మిరపను ప్రభుత్వం కొనుగోలు చేసి నియోజకవర్గంలోని రైతాంగానికి న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ రావులపల్లి రాంప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లో గతంలో వరదల కారణంగా రైతాంగం అనేక రకాలుగా నష్టపోయిందని పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా రైతులు నట్టేట మునిగారని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచన చేసి తడిసిన గింజకు, తడిసిన మిరపకు రేటు గట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, ఆకోజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన మిర్చి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి-సీపీఎం

భద్రాచలం ప్రభాతవార్త:

అకాల వర్షం కారణంగా చర్ల మండలంలో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోవాలని ఆ రైతులకు జరిగిన నష్టానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం, శుక్రవారం కురిసిన వర్షాలకు రైతులు ఆరుగాలం పండించి కళాల్లో నిలువ చేసుకున్న మెచ్చుకుంట మొత్తం తడిసిపోయాయని ఫలితంగా మిర్చి నాణ్యత మాత్రం దెబ్బతిని పోతుంది. అందువల్ల ఏర్పడిన నష్టానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం కోరారు. వాతావరణంలో వచ్చిన అనేక మార్పుల నేపథ్యంలో తుఫాను వచ్చిందని, ఈ తుఫాను వల్ల మిర్చి రైతులు నష్టపోయారని కళ్ళల్లో ఉన్న మిర్చి మాత్రమే కాకుండా మిర్చి పంట కూడా కాయ రాలిపోయి పోతా పిండి రాలిపోయి, కొమ్మలు విరిగిపోయి రైతులు నష్టపోయారని సిపిఎం తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు జరిగిన నష్టానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.25వేలు, కేంద్ర ప్రభుత్వం మరొక రూ.25వేలు కలిపి మొత్తం రూ.50వేలు చొప్పున మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నష్టంపైన సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శి అశ్రద్ధ వల్ల నిరుపేయోగంగా ఉన్న శీతల శవపేటికలు

**-అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాహూర్**

సారపాక, ప్రభాతవార్త :



సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో చనిపోయిన వారి కోసం శీతల శవ పేటికను గ్రామపంచాయతీ వారికి జ్ఞాపకార్ధంగా ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ, పాటి రాజు, మున్నూరు కాపు సంఘం వారికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహూకరించారని, కానీ పంచాయతీ కార్యదర్శి వల్ల అవి నిరూపయోగంగా ఉంటున్నాయని అఖిల భారత సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహూర్ ఆవేదన చెందారు. బహూకరించిన శవ పేటికలలో కొన్ని రిపేర్లకు రాగా వాటిని బాగుచేయకుండా ఒకటి మాత్రమే కావాల్సిన వారికి ఇస్తున్నారని, పాడైపోయిన వాటిని ఎందుకు రిపేర్లు చేయడం లేదని, బహూకరించిన వారే రిపేర్లు చేయించాలా అంటూ ప్రశ్నించారు. ఒకవైపు మనిషి చనిపోయాడు అనే బాధ, మరో వైపు కూలింగ్ బాక్స్ దొరుకుతుందో .. లేదో అనే ఆందోళన మధ్యన మృతుల కుటుంబాలు సతమతమవు తున్నారని అన్నారు. వెంటనే పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వీడి శీతల శవపేటికలను వెంటనే రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*మధిర, మార్చి 17, ప్రభాతవార్త :*

గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలో సిరిపురం మల్లారం రొంపిమల్ల, జాలిముడి, రామచంద్రపురం, బుచ్చిరెడ్డిపాలెం , వంగవీడు, వెంకటాపురం, కృష్ణాపురం, జలుగుమాడు, ఆత్కూరు గ్రామాలలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలపై పడిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఇదే పరిస్థితి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నెలకొంది. శుక్రవారం గ్రామాలలో వర్ష ప్రభావానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ మేరకు ఏవోడీఎన్‌కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన పంట నష్టాన్ని నివేదికల రూపంలో ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు



ఆయన తెలిపారు. గ్రామాలలో పంట నష్ట పరిస్థితులను పరిశీలించడంతో పాటు రైతుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన క్రమంలో కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు గ్రామాలలో పర్యటించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ... అకాల వర్షాలకు మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పత్తి పంట సరిగ్గా పండక నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందారు. కనీసం ఒక ఎకరానికి రూ. 30వేలు, రూ. 35వేల వరకు పెట్టుబవి పెట్టడం జరిగిందని ఈ అకాల వర్షం కారణంగా కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. అలాగే సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు ఆద్వర్యంలో రైతు సంఘం నాయకులు పంటలను పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు సత్వరమే న్యాయం చేయాలని పంట నష్టం అంచనాలను తీసుకొని పరిగణలోకి చేసుకొని పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

# రూ. 30కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

*మధిర, మార్చి 17, ప్రభాతవార్త :*

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మధిర మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని శ/క్రవారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత జయకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి హాజరైయ్యారు. ఈ సందర్భంగా గత ఏడాది మున్సిపాలిటీ ఆదాయంతో పాటు చేపట్టిన పనులపై చర్చ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా విడుదల చేసిన రూము రూ. 30కోట్లతో కలిపి రూ. 45,78కోట్లతో ఆదాయం రూ. 45.75కోట్లు, వ్యయం రూ. 45.62 కోట్లతో రూ. 10.57లక్షల మిగులు బడ్జెట్‌కు ఆమోదం




తెలిపారు. మదిర మున్సిపాలిటీ అబివృద్ధికి సంబంధించి ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా కేటాయించిన రూ. 30కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అవసరమైన మౌలిక అభివృద్ధి కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఈ మేరకు పనులను ప్రాతిపదికగా తీసుకోవడం జరిగిందని మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత వివరించారు. అన్ని వార్డులకు సంబంధించి ఆ ఆయా వార్డుల కౌన్సిలర్లతో పాటు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై సభ/్యల సూచనలు, సలహాలపై చర్చించారు. 21వ వార్డు కౌన్సిలర్ తన వార్డుకు సంబంధించి పనుల విషయంలో నిర్లక్ష్యాన్ని చూపుతున్నారని ప్రోటోకాల్ పాటించడం లేదని అదనపు కలెక్టర్ స్నేహలతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఏఈ నరేష్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్, కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బాధచూస్తుంటే కడుపు తరుక్కుపోయింది

*బోనకల్, మార్చి 17, ప్రభాతవార్త :*

అకాల వర్షాలు వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఎ రావినూతల గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక బీజేపీ నేతలతో కలిసి పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. గ్రామంలో 30 ఎకరాలు సాగు చేసి మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోయిన ఒట్టికొండ రామకృష్ణ ను పరామర్శించిన శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... వ్యవసాయ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపధిక మీద పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపడంతో పాటు ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ. 50వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని చెప్పి డిమాండ్ చేశారు. ఒక్క బోనకల్లు మండలంలోని 32వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారని 80శాతం పంట అకాల వర్షాలు వడగండ్ల వానతో దెబ్బతిన్నదని శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అహంకారానికి తెలంగాణ రైతులు బలవుతున్నారని నరేంద్రమోడీ ప్రభుత్వం అతివృష్టి వచ్చినప్పుడు అనావృష్టి వచ్చినప్పుడు రైతును ఆదుకోవడం కోసం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని తీసుకొస్తే ఈ రాష్ట్రంలో ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతుల జీవితాలతో కేసీఆర్ చెలగాటమాడుతున్నాడని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గత 8సంవత్సరాలుగా పంటలు అతివృష్టి అనావృష్టితో నష్టపోతున్న నష్టపరిహారం చెల్లించకుండా రైతులను ఈ



ప్రభ/త్వం ఇబ్బందులకు గురి చెస్తేన్నదని వెంటనే ఈసారి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయడంతో పాటు రైతుకు నష్టపరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, మండల అద్యక్షులు వీరపనేని అప్పారావు, బీజేపీ నాయకులు తాళ్ళూరి సురేష్, కారంగుల మురళీకృష్ణ, కలాసని పరశురాం, గుగులోత్ నాగేశ్వరరావు, మరీదు పరశురాముడు, భూక్యా సైదా పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో నల్లమల పర్యటన

*బోనకల్, మార్చి 17, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు,రాయన్నపేట గ్రామాలలో రైతు సంఘం జిల్లా సమితి కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఎడి కొంగర వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఎఈ శరత్‌బాబు, రైతులతో కలిసి అకాల వర్షానికి నేలపడిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలన చేశారు. మొక్కజొన్న పంట చివరి దశలో అకాల వర్షంతో రైతుకు ఎంతో తీరని ఈ నష్టం అని ఈ నష్టం రైతు కన్నీటి శాపంగా అయిందని ఆవేదన చెందారు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మాకు నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని తమ ఆవేదనను రైతులు వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా సమితి కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... రైతులు ఆందోళన చెందకండి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి పూర్తిస్థాయిలో మొక్కజొన్న పంట జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి చర్చిస్తామని వ్యవసాయ శాఖ అదికారులను తగిన రిపోర్టు మొక్కజొన్న రైతుల పంటల వివరాలను ఇవ్వాలని కోరారు. ఆళ్ళపాడు సర్పంచి మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ.... గ్రామాలలో ఆళ్ళపాడు రెవిన్యూ పరిధిలో 1400ల ఎకరాలు రైతులు మొక్కజొన్న సాగు చేశారని, అట్టి పంట మొత్తం బోండా విత్తనం ఏర్పడే దశలో ఉందని రైతులు మొత్తం పెట్టుబడిని పెట్టి 15రోజుల్లో



మొక్కజొన్న పంట చేతికి వచ్చే దశలో పూర్తిస్థాయిలో రైతులు కౌలు రైతులు నష్టపోయారని వారికి తగిన నష్టపరిహారం రైతులు సంఘాలు, వ్యవసాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వ నుండి నష్టం పరిహారం రైతు సంఘాలు వ్యవసాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈవో నాగసాయి, ఎర్రగుంట సాదన, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, రాయన్నపేట సర్పంచ్ కిన్నెరవాని, పాపారావు, రైతులు జంగ రవి, రాధాక్రిష్ణ, , కొండలరావు, బండి నాగేశ్వరరావు, దొంతిబోయిన భూషయ్య, ప్రమిళ, రైతులు పాల్గొన్నారు.




## ఆత్కూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*మధిర, మార్చి 17, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు పథకాన్ని ముఖ్య మంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం పేర్కొన్నారు. ఆత్కూరు గ్రామంలో సర్పంచ్ అబ్బూరి సంధ్యా రాణితో కలిసి ప్రారంభించారు. పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలెవ్వరు కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో వైద్యులచే కంటి పరీక్షలు వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ కంటి వెలుగు శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై వెంటనే సర్వే చేపట్టాలి

*బోనకల్, మార్చి 17, ప్రభాతవార్త :*

గురువారం మధ్యాహ్నం నుంచి మండలంలో తుఫాను కారణంగా అకాల వర్షాలకు మండల వ్యాప్తంగా వేల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు శుక్రవారం పేర్కొన్నారు. ఒక వైపు సాగర్ నీటి సమస్యతో పంటలు ఎండిపోయి కొట్టుమిట్టాడుతున్న రైతులకు గురువారం నుంచి కురిసిన అకాల వర్షాల వల్ల మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు చేతికొచ్చే మొక్కజొన్న పంట భారీ వర్షాలకు ఈదురు గాలులకు పడిపోయి తీవ్ర నష్టం వాటిల్లేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి సాగు చేసి పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి, పుస్తేలు తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు తెచ్చి మొక్కజొన్న సాగు చేసిన రైతులకు కన్నీళ్ళే మిగిలాయని ఆయన తెలిపారు. వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీని అందించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ మండల వ్యాప్తంగా తమ నిరసనలు ఉధృతం చేస్తామని తెలిపారు.

### నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*బోనకల్ మార్చి 17, ప్రభాతవార్త :*

గోవిందపురం ఎల్ గ్రామంలో మొక్కజొన్న రైతులకు అకాల వర్షం కన్నీళ్ళు మిగిల్చిందని ఏఐకెఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని క్షేత్రస్థాయిలో సర్వే చేయించి రైతులకు, బోనకల్ మండలంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారు. ఎకరానికి రూ. లక్ష నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తికి గిట్టుబాటు ధర లేక మిర్చి ఎర్రన్నల్లితో నష్టపోయి రైతు రుణమాఫీ లేక సాగర కాల్వలు సరైన టైంకి అందక తీవ్రంగా నష్టపోయి ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు, ఇరుగు లెనిన్, చింతలచెరువు మదర్‌అయ్యా సైదామరి పాల్గొన్నారు.

## తెలుగు ర్ట్రాషాల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన బీపీ నాయక్

*బోనకల్ మార్చి 17, ప్రభాతవార్త :*

స్థానిక మండల కేంద్రంలోని కల్పన, చావ్లా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ శ్రీరామ్ అయ్యప్పన్, గోర్‌భాయి టీమ్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ఆటగాళ్ళను పరిచయం చేసుకున్నారు. వారి గౌరవ వందనాన్ని పొందారు. క్రీడలు మానసిక ఉత్తేజాన్ని, శారీరక ఆరోగ్యంతో పాటు స్నేహబంధాన్ని, ఐకమత్యాన్ని పెంపొంది స్తుందని యువకులందరూ ప్రతిరోజు గంటసేపైనా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.




## సబ్ డివిజన్ పరిధిలో ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ మేళాలు

కొత్తగూడెం టౌన్, మార్చి 17 - ప్రభాతవార్త:



కొత్తగూడెం పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలో ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, సబ్ డివిజన్ ఏఎస్‌పి.రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మైలారం, బంగారుచెలక, లక్ష్మీపురం, రేగళ్ల తదితర బ్రాంచ్ పోస్టాఫీస్‌ల పరిధిలో ఈ మేళాలు నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలకు క్లుప్తంగా ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ బీమాపై అవగాహన కల్పించారు. ఇతర బీమా సంస్థలతో పోలిస్తే తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ తపాలా బీమా ద్వారా వస్తుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచ్ పోస్టాఫీస్‌లలో ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఉద్యమాలు ఉధృతమైతే... పాలకులు తోక ముడవక మానదు

- ఆర్ఎస్‌పిని కలిసి సంఘీభావం తెలిపిన యెర్రా కామేష్

కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త:



ఉద్యమాలు ఉధృతం అయితే పాలకులు తోక ముడుస్తారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆర్ఎస్‌పీ తన స్వగృహంలో చేపట్టిన ఈ దీక్షకు మద్దతు తెలిపేందుకు తనను పార్టీ శ్రేణులను పోలీసులు అడుగడుగునా అడ్డుకునే ప్రయతనం చేసినప్పటికీ వీటన్నింటినీ చేదించుకొని ప్రవీణ్‌కుమార్‌ను ఆయన నివాసంలోనే కలవడం జరిగిందని అన్నారు. శాంతియుతంగా పార్టీ కార్యాలయంలో దీక్ష చేస్తున్న ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను అక్రమ పద్ధతిలో అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఆయన దీక్షకు భయపడిన ప్రభుత్వం గ్రూప్1 పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం బీఎస్పీ సాధించిన విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తడికల శివకుమార్, నల్లగట్ల రఘు, సాయి, దాసు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండించండి: గాంధీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ ఎగ్జామ్ పేపర్ లీకే చేసిన నిరుద్యోగులతో ఆడుకుందని, గ్రూప్ వన్ పేపర్ లీక్ చేసిన వారు కేసీఆర్ కుటుంబంతో సంబంధాలు ఉన్నాయని, వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శాంతియుతంగా ధరానర చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం అనేక అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కేసీఆర్‌కుమార్తె కవిత లిక్కర్ దందా చేసిందని ఆరోపించారు. అదే విధంగా టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో బీజేపీ అభ్యర్థి గెలవడం ఇందుకు నిదర్శనం అని అన్నారు.

# 'పొనిశెట్టి' వెంటే మేమంతా...

- పచ్చని తెలంగాణ నగర్‌లో చిచ్చుపెట్టకు వనమా
- స్పష్టం చేసిన తెలంగాణ నగర్ వాసులు



పాల్వంచ, మార్చి 17 - ప్రభాతవార్త: పాల్వంచలోని తెలంగాణ నగర్‌లో ప్రజలంతా ఈ రోజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నందిగామ వెంకటరమణ, మిర్యాల రాధ, కారకపల్లి స్వరూప, బొల్లెద్దు భవాని, మాలోత్ ప్రశాంత్, బియ్యని విజయ్, షేక్ సోంద్ సాహెబ్‌లు పాల్గొని మాట్లాడుతూ... 12 సంవత్సరాల క్రితం ఈ కబ్జా కోరును చేతిలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఇవ్వడం జరిగింది. ఈ 12 సంవత్సరాలు తెలంగాణ నగర్‌లో విలువైన స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయడానికి కొందరు చెయ్యని ప్రయత్నం లేదు. ఈ ప్రయత్నాన్ని పాల్వంచలోని కొంత మంది రాజకీయ నాయకులు మద్దతు కూడా ఉంది. మా తెలంగాణ నగర్ కాలనీని ఎలాగైనా ఖాళీ చేయించాలని ఈ 12 సంవత్సరాలుగా అనేక కుట్రలు పన్నినా ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా పొనిశెట్టి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పోరాటం చేశామని, మా కాలనీకి మౌలిక వసతులు ఇవ్వకుండా సదరు కబ్జా కోరు హై కోర్టులో ఐదు కేసులు వేసినా మేము తలాకొంత డబ్బులు పోగు చేసుకొని న్యాయ పోరాటం చేసి గెలిస్తే... ఇప్పుడు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన వ్యక్తిగత ఇమేజ్ కోసం తెలంగాణనగర్‌లోని కొందరిని చేరదీసి ఇన్ని రోజులు చేయని సహాయం చేయడం వెనుక అర్థమవుతుందని, ఆయన దుర్మార్గపు ఆలోచన అని ఆరోపించారు. డబ్బులు ఎరగా చూపెట్టినంత మాత్రాన పొనిశెట్టి వెంకటేశ్వర్లుని వదిలిపెట్టి రావడానికి మేం సిద్దంగా లేమని అన్నారు. గత మూడు నెలలుగా తెలంగాణ ఇదొక విధంగా తెలంగాణనగర్‌లో చిచ్చు పెట్టడానికి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేందర్‌రావులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని ఆశలు పెట్టినా అధికారం అడ్డుపెట్టుకొని ఎన్ని ప్రయత్నాలు చేసినా వృధా ప్రయాసమే అవుతుంది. వనమా గారు గురుతపెట్టుకోండి... త్వరలో తెలంగాణ సాధన్‌కు సంబంధించిన భూమి కేసులో కూడా విజయం సాధిస్తాం. మా కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలు మేమే పోరాటం ద్వారా సాధించుకుంటాం. కుదరకపోతే న్యాయ స్థానం ద్వారా మా హక్కులను సాధించుకుంటాం. అంతే తప్ప మీరు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవడానికి మేం సిద్దంగా లేము. మాకు నీడ కల్పించిన పొనిశెట్టి వెంకటేశ్వర్లుని వదిలి ఉండే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరహాలరావు, శంకర్, వెంకన్న, ఉపేందర్, రుద్రా, హాతీరాం, కిరణ్, రమేష్, శ్రీను, కేశవులు, వీరన్న, కిట్టు, నాగమణి, మణెమ్మ, రమ, అనిత, దీప్తి, విజయ, జేబీ, యాకూబీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుంచి పాల్వంచ ఉగాది ఉత్సవాలు

- ఉత్సవాలను ప్రారంభించనున్న కలెక్టర్ అనుదీప్
- నాలుగు రోజుల పాటు రాష్ట్రస్థాయి కళాకారుల కళాప్రదర్శనలు



పాల్వంచ, మార్చి 17 - ప్రభాతవార్త: పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా నిర్వహించిన ఉగాది సంబురాలు ఉత్సవాలు ఈ ఏడాది 20వ ఉగాది సంబురాలు పేరుతో నాలుగు రోజుల పాటు జరగనున్నాయని కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్, అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న వజ్రా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2023 సంవత్సరంలో తమ సంస్థ ప్రారంభించిన ఉగాది ఉత్సవాలు 20 సంవత్సరాల ద్వి దశాబ్ది ఉత్సవాలను జరుపుకున్నామన్నారు. 22వ తేదీన బుధవారంసాయంత్రం 6 గంటలకు కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారు. 23వ తేదీన కూనంనేని సాంబశివరావు, 24వ తేదీన మాజీ ఎంపీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, 25వ తేదీన చివరి రోజు హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. సినీ సంగీత విభావరి కార్యక్రమం, సభానంతరం ప్రముఖ సినీ గాయని పాడుతా తీయగా విజేత తేజస్విని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందని, రమాదేవి భక్తబృందంచే కూచిపూడి, శ్రీలక్ష్మి కోలాట బృందం , జల్లి ప్రసాద్ బృంధం చే కోలాటం, కొమ్ము డాన్స్, జైభీమ్ కళాబృందం జానపద నృత్యాలు, కోలాటం, కోయ నృత్యాలు జరుగుతాయని అన్నారు. చివరిరోజు పద్య నాటకం చింతామణి విజయవాడ వారిచే ప్రదర్శించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి దేవస్థానం మాజీ అధ్యక్షుడు మహిపతి రామలింగం, డాక్టర్ బుచ్చయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 25,26 తేదీల్లో క్యాన్సర్ గుర్తింపు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త: బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వైద్యుల బృంద సహకారంతో ఈ నెల 25, 26 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ విజయ్‌కుమార్‌లు ఆవిష్కరించారు. అనుమానిత లక్షణాలతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానని పుండు, కురుపులు, రొమ్ము, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం, కణతులు గట్టి పడటం, రోజులు తరబడి అజీర్థ సమస్య, ఆహారం మింగడం కష్టంగా ఉండటం, జీర్ణాశయం, మలమూత్ర విసర్జన సమయంలో వ్యవస్థలో అకస్మాత్తు మార్పులు, మహిళల్లో తెల్లబట్ట రావడం, సకాలంలో బహిష్టు రాకపోవడం లాంటి లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవచ్చని అన్నారు. కోటి రూపాయలు విలువైన మొబైల్ ల్యాబ్ సహాయంతో అత్యాధునిక పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహిసానతరని అన్నారు. ఈ క్యాంపునకు హాజరయ్యే వారు 9885630479, 9391190522, 9848283201, 9849293823 నంబర్లకు సంప్రదించాలని కోరారు. కొంగర రామచంద్రారావు, జీవీవీ ప్రసాద్, రోటేరియన్ ఎం.వెంకటేశ్వర్, చలం, కొడుమూరి శ్రీను, లగడపాటి రమేష్‌చంద్, సతీష్ గుండపనేని, భిక్షులాల్, గుమలాపురం సత్యనారాయణ, దస్తగిరి, రంజిత్‌లు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని సందర్శించిన ఉమ్మడి జిల్లాల జీఎం

కొత్తగూడెం టౌన్, మార్చి 17 - (ప్రభాతవార్త):




స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లోని జిల్లా బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ పి.వెంకటేశం సందర్శించారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు, ఫ్రాంచాయిస్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ మొబైల్ 4జీ సర్వీసులను ప్రారంభిస్తామని, అదే విధంగా అన్ని మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కరోనా విపత్కర సమయంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు అందించిన విశేష సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో డీజీఎం నవీన్, ఏజీఎం గోవిందు, ఎస్‌డీపీవో బానోత్ సక్రు నాయక్, ఎస్‌డీఈలు షకీల్, సునీల్, కోటేశ్వరరావు, గోపీ రాజేష్, జేటీవోలు రామరాజు, సందీప్, అంకిత్, ఓఎస్ శివరాంజీ, ఫ్రాంచైజీలు అప్పలరెడినడ, రవిచంద్ర, నారాయణ, బాలు, ఆశీష్‌బాబు, నరసింహారావులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు అన్యాయం జరిగిదే సహించేది లేదు

**- ఫారెస్టు మ్యాప్ ప్రకారం సబ్ డివిజన్ చేసి హద్దులు నిర్ణయించాలి**

**- లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - (ప్రభాతవార్త):



మండలంలోని కూనారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 13లో ఉన్న భూమికి ఫారెస్టు మ్యాప్ ప్రకారం సబ్ డివిజన్ చేసి హద్దులు నిర్ణయించాలని, గిరిజన రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మండల జెడ్పీటీసీ మేరెడ్డి వసంత అన్నారు. శుక్రవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కూనారం రెవెన్యూలో సేత్వార్ పహాణీ ప్రకారం 13 సర్వే నంబర్‌లో 4546.17 ఎకరాలు భూమి ఉందని, దానిలో 4064. 17 ఎకరాల భూమి ఫారెస్టు గెజిట్ 1 ప్రకారం అటవీ అధికారులకు ఇచ్చారని, మిగిలిన 500 ఎకరాల భూమిలో 250 ఎకరాలు అంబసత్రం భూమి పోగా మిగిలిన 250 ఎకరాల్లో స్థానిక ఆదివాసీ పేద గిరిజన రైతులు దాదాపు 50 కుటుంబాల వారు 150 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారన్నారు. అట్టి రైతులను భూమి నుంచి వెళ్లగొట్టి ఈ మిగులు రెవెన్యూ భూమి కూడా తమదేనని ఫారెస్టు వారు ఆక్రమించారని, గత ఆరు సంవత్సరాలుగా భూములను సాగు చేయనీయడం లేదని అన్నారు. కటిన పేదలైన ఆదివాసీ గిరిజనులు దిక్కులేక రోజువారీ కూలీపై ఆధారపడి పూట వెళ్లదీస్తున్నారని, ఈ భూమికి సంబంధించి అటవీ, రెవెన్యూ భూములకు మధ్య హద్దులు నిర్ణయించి ఫారెస్టు వారు ఆక్రమించిన రెవెన్యూ మిగులు భూమిని వేరు చేసి భూమిలేని ఆదివాసీ పేద గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఆరేళ్లుగా కలెక్టర్లకు, ఆర్డీవోలకు, తహసీల్దార్లకు వినతులు ఇవ్వడం జరిగిందని, దీనిపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి, రాష్ట్ర అటవీశాఖా మంత్రి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రూప్ వన్ పరీక్ష లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- ప్రతీ అభ్యర్థికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలి**

**- లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి**

కొత్తగూడెం, మార్చి 17 - (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ పరీక్ష పత్రాల లీకేజీపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియామకాల పేరుతో తెలంగాణ సాధన అనంతరం తొమినమిది సంవత్సరాలుగా యువతను మభ్యపెడుతూ రాష్ట్ర పాలనను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. కుటుంబ పాలనే ధ్యేయంగా దోపిడీకి తెరతీసిన సీఎం కేసీఆర్ రాబోయే అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తధ్యమని, తెలుసుకొని తిరిగి మరోమారు యువతను మభ్యపెట్టే ఉద్దేశంతో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలలో పేపర్ లీకేజీపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో కొన్ని నెలలుగా కుటుంబాలకు దూరంగా ఉంటూ పరీక్షలలో నెగ్గాలనే ఉదేశఉదశంతో లక్షలాది రూపాయలు శిక్షణకు వెచ్చించి పరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులకు పరీక్షా పత్రాల లీకేజీతో దిక్కుతోచని స్థితి ఎదురైందని ఆయన విమర్శించారు. తక్షణమే ప్రతీ అభ్యర్థికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. పరీక్షా పత్రాల లీకేజీకి బాధ్యత వహించి తక్షణమే మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లీకేజీలపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేసిన బీజేవైఎం నాయకులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పాలనను నిర్లక్షయం చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలుపని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న మిర్చి, మామిడి పంట రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగఏఉశ్వరరావు, తిమిరి నరేంద్రబాబు, పైడిపాటి రవీందర్, రాపాక రమేష్‌లు పాల్గొన్నారు.




## రేపు టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

కొత్తగూడెం టౌన్, మార్చి 17 - (ప్రభాతవార్త):




అరిబాల జ్ఞాపకార్థం ఈ నెల 19వ తేదీన ఆదివారం నాడు టేబుల్ టెన్నిస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి మెన్, ఉమెన్స్ అండ్ వెటరన్స్ విభాగాలకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని ఔత్సాహికులైన టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే వారు థామస్ కెనడీ (కోచ్) 9989074300 నంబర్‌కు సంప్రదించాలని, రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత

లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - (ప్రభాతవార్త):



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశానుసారం మండలంలోని శ్రీనగర్‌కాలనీ మూడవ లైన్‌లో ఉన్న జనహితలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను శుక్రవారం అందించారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు వాగ్దానం ప్రకారం ఆరు నెలలు టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను ఉచితంగా అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఐదవ నెల 215 మంది టీబీ పేషెంట్లకు ఉచితంగా న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్టు సభ్యులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బోడ హరినాయక్, నందిని, అనీలారెడినడ, సవిత, నీత, టీబీ సూపర్‌వైజర్లు రఫెల్, కృష్ణవేణి, రవిలు పాల్గొన్నారు.

## ఎన్నటికైనా జిల్లా గర్వించదగ్గ చలనచిత్ర దర్శకుడిని అవుతా

పాల్వంచ టౌన్, మార్చి 17 - (ప్రభాతవార్త):



ఎన్నటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గర్వించదగ్గ చలనచిత్ర దర్శకుడిని అవుతానని పాల్వంచకు చెందిన చింతమళ్ల నాగరాజు తెలిపారు. ఎనిమిదేళ్ల క్రితం నుంచి లఘుచిత్రాలు తీస్తున్నానని, అయితే తాను చలనచిత్రం తీయాలని కోరక అని, ఇప్పుడు తన సొంతంగా సొమ్ము చేసుకొని తన ఇష్టమైన భద్రాచలం పేరును తన బ్యానర్ గా భద్రాద్రి సినీ క్రియేషన్స్ నామకరణం చేసినట్లు చెప్పారు. అదే విధంగా హైదరాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో రిజిస్ట్రేషన్ చేశారని ఆనందం వ్యక్తం చేశారు. త్వరలో తన సినిమాకి సంబంధించిన టైటిల్, ఓపెనింగ్ ఉంటుందని అన్నారు. కొత్తవారికి అవకాశం ఉందని, సోషల్ మీడియా, ఫేస్‌బుక్ భద్రాద్రి టాకీస్‌లో వివరాలు పంపాలని, ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# 2024 నాటికి నెట్ జీరో ఎనర్జీ సంస్థగా సింగరేణి

## - సింగరేణి సీఎండీ శ్రీధర్




**కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త:**
సింగరేణి వాడుతున్న థర్మల్ విద్యుత్‌కి సమానంగా సోలార్ విద్యుత్ ఉత్పాదన సొంత సోలార్ విద్యుత్‌తో నడిచే తొలి బొగ్గు కంపెనీగా అవతరించనున్న సింగరేణి కేంద్ర బొగ్గు శాఖ వారి సమీక్షల్లో సింగరేణి సోలార్ లక్ష్యాలను సీఎండీ శ్రీధర్ వివరించారు. 2024 సంవత్సరానికల్లా సింగరేణి సంస్థ తాను వినియోగించే విద్యుత్‌కు సమానంగా 700 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తిచేసి సరికొత్త మైలురాయిని చేరుకోనుందని సంస్థ సీఎండీ శ్రీధర్ పేర్కొన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల సమీక్ష సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా, పర్యావరణ హిత చర్యగా ఇప్పటికే 224 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పి ఏడాదికి 350 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, తద్వారా ఇప్పటికే సింగరేణి వినియోగిస్తున్న విద్యుత్‌లో 50 శాతం ఆదా చేకూరిందన్నారు. అయితే 2024 నాటికి సింగరేణి వినియోగిస్తున్న మొత్తం 700 మిలియన్ యూనిట్ల విద్యుత్‌కు సమానంగా సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో నిర్దేశించుకున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో ఇంకా మిగిలి ఉన్న 76 మెగావాట్ల ప్లాంట్లను ఈ ఏడాది జూన్ చివరికల్లా పూర్తి చేయనున్నామన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు, జీఎం కో ఆర్డినేషన్ సురేష్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, సింగరేణి సోలార్, థర్మల్ పవర్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో భవన కార్మికునికి తీవ్రగాయాలు

## -బాధితుని వైద్యఖర్చులకు ఎమ్మెల్యే ద్వారా ఆర్థికసాయం



**ములకలపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త :**
విద్యుద్ఘాతంతో ఓ భవన నిర్మాణ కార్మికునికి తీవ్రగాయాలైన సంఘటన మండలకేంద్రమైన ములకలపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని చౌటుగూడెం పంచాయతీ బొంతగూడెం గ్రామానికి చెందిన కొడిమె రమేష్ భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. విధుల్లో భాగంగా ములకలపల్లిలో ఓ బిల్డింగ్ వద్ద పనిచేస్తుండగా కరెంటు వైరు తగిలి ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన రమేష్‌ను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. ఇదిలా ఉండగా కుటుంబసభ్యులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని, వారిపై చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని, బాధితుడిని ఆదుకోవాలని కుటుంబసభ్యులతో పాటు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఒరుగంటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**బాధితుని వైద్యఖర్చులకు ఎమ్మెల్యే ద్వారా ఆర్థికసాయం**

విద్యుద్ఘాతానికి గురైన కొడిమె రమేష్ ఆరోగ్య పరిస్థితిని బీఆర్ఎస్ మండల నాయకులు పువ్వాళ్ల మంగపతి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా తెలియచేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మెచ్చా స్వేచ్ఛ ఆసుపత్రి వైద్యులకు సూచించి రమేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పువ్వాళ్ల మంగపతి ద్వారా కార్మికుని వైద్యఖర్చుల నిమిత్తం కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, ఒరుగంటి శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం, అపార నష్టం

## -నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## -పలువురు రైతులు వేడుకోలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో పడుతున్న అకాల వర్షాలు, గాలుల వలన మిర్చి, పత్తి, మొక్కజొన్న, వరి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా మిర్చి పంట వేసిన రైతాంగం మిర్చిని కోసం కళ్ళాల్లో ఆరబెట్టగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వల్ల కళ్ళాల్లో ఆరబెట్టిన మిర్చి తడిసి ముద్దయ్యింది. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉన్నారు. అకాల వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలోని తూరుబాక, నర్సాపురం, సీతారాంపురం, రేగుబల్లి, దుమ్ముగూడెం వర్క్‌షాపు తదితర గ్రామాలలో మిర్చి కళంలో ఆరబోసిన మిర్చి పూర్తిగా వర్షం నీటితో తడిసిపోయింది. తడిసిన మిర్చిని చూపిస్తూ రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షం వల్ల నట్టేట మునిగామని, ప్రభుత్వం మానవతా దృక్పధంతో ఆలోచించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయాలని, టౌన్ ప్లాన్ బిల్డిర్ ఓవర్సీస్ (టీపీబీఓ), టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన, నిర్వహించబోతున్న ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలు లీకు అయిన సందర్భంలో అన్నిటినీ తకణం రద్దు చేసి కొత్త షెడ్యూల్ ప్రకటించి దాని ప్రకారం పరీకలను నిర్వహించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30 లకల నిరుద్యోగుల తరపున బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యకులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఉదయం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సందర్భంలో వారిని పోలీసులు అరెస్టు చేసి గృహ నిర్బంధంలో ఉంచడం జరిగింది. ఈ క్రమంలో వారు గృహనిర్బంధంలో సైతం ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. డాక్టర్ ఆర్.ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పలక ఆదిలక్ష్మి, మండల మహిళా కన్వీనర్ కేసుపాక సాధన, కొప్పుల రాంబాబు, బొల్లు సంపత్, కేసుపాక రవివర్మ, గొడ్ల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ఖాసీంను పరామర్శించిన ఐజేయూ జిల్లా అధ్యక్షుడు

**జూలూరుపాడు, మార్చి 17 - ప్రభాతవార్త:**



మండలంలోని 99 టీవీ స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఖాసీం ఇటీవల అనా రోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, జిల్లా ఉపాధ్యాక్షుడు పెండ్యాల విజయభాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు షేక్ జానీ, దశరథ్ బండ్ల వెంకటేష్ ఆయనతో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# బాధ్యతలు చేపట్టిన జీఎం పర్సనల్‌కు సన్మానం

**కొత్తగూడెం టౌన్, మార్చి 17 - ప్రభాతవార్త:**



నూతనంగా జీఎం పర్సనల్ (ఐఆర్, పీఎం)గా పదవీ బాధ్యతలు చేపట్టిన కుమార్‌రెడ్డిని టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ముఖ్య నాయకులు జేబీ మోహన్, పి. శంకర్, వలస కుమార్, మోరె రమేష్, రామలక్ష్మణరెడినద, జాన్ అజిత్, ఎన్‌వీ రమణ, హీరాలాల్, జే.శ్రీనివాస్, జాన్సన్ సుధాకర్, రాజేశ్వరరావు, మూరినత, షమీవుల్లా, నాగ రాజు, క్రాంతి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త:**



అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం శేషగిరి భవన్‌లో ఆయన మాట్లాడుతూ... రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా అకాలంగా కురిసిన వర్షాలకు మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో రైతు ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడి పెట్టి నష్టపోయారని, కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రతిపక్షాలుగా తమ డిమాండ్లను పాలకులు పెడచెవిన పెట్టడం వెళ్ళ రైతాంగం నష్టపోతోందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారుసులను తక్షణమే ప్రభుత్వం స్పందించి జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి నష్టాన్ని అంచనా వేయించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గురుకులంలో ప్రవేశలకై ధరఖాస్తులు స్వీకరించే గడువు పొడిగింపు

**భద్రాచలం ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరంలో కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా బంగారు తెలంగాణ రూపొందించే క్రమంలో దళిత, గిరిజన బహుజనులలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి అన్ని రకాల గురుకుల పాఠశాలలో(ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్) 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాలలో ప్రవేశం పొందుటకు ప్రవేశ పరీక్ష అంతర్జాలం(ఆన్లైన్)లో దరఖాస్తులు చేసుకొనుటకు ఈనెల 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో ప్రవేశం పొందుటకు కావలసిన పూర్తి సమాచారం కొరకు ఆన్లైన్ వెబ్సైట్‌లో నందు గాని లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయమును గాని సంప్రదించాలని ఆయన కోరుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ప్రాంతీయ సమన్వయ అధికారి(గురుకులం) దేవిడ్‌రాజ్ ఐటీడీఏ భద్రాచలం తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు వలన ఆదివాసీలకు నష్టం

**-ఢిల్లీలోని పీఎంవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు తెల్లం నరేష్**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన గోదావరి బ్యాక్ వాటర్‌తో అనేక ఆదివాసీ గ్రామాలకు ముంపు ఏర్పడుతుందని నష్టపోతున్న ఆదివాసీ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామవాసి తెల్లం నరేష్ శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తెల్లం నరేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. పోలవరం నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న ప్రాంతాలను గుర్తించడంలో పోలవరం అథారిటీ, కేంద్ర జలశక్తి అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలకు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని అనేక గిరిజన గ్రామాలు ముంపుకు గురయ్యాయని, పోలవరం నిర్మాణం వల్లే ఈ భారీ వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయని వినతిపత్రంలో ఆయన పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్మాణం వల్ల నష్టపోతున్న ఆదివాసీ గ్రామాల ప్రజలకు ఆర్.ఆర్ ప్యాకేజీ చెల్లించి ఆ గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలలో ఇండ్లు నిర్మించి ఆదుకోవాలని వినతిపత్రంలో ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పోలవరం నిర్మాణంతో తెలంగాణలోని భద్రాచలం డివిజన్‌లో అనేక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వేల సంఖ్యల ఆదివాసీ గ్రామాల ప్రజలకు చెందిన ఇళ్ళులు ముంపుకు గురవుతున్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ వినతిపత్రంలో ఆయన పేర్కొన్నారు.

# అకాల వర్షం... ఆందోళనలో రైతులు

*చంద్రుగొండ, మార్చి 17 - ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా తుఫాన్ కారణంగా మండలంలో అకాల వర్షం కురిసింది. దీంతో మిర్చి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన మిర్చి పంట తడిసిపోతుందోఏమోనన్న ఆందోళనలో రైతులు పరుగులు తీశారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట తడవకుండా ఉండేందుకు టార్పాలిన్ కప్పారు. గురువారం సాయంత్రం, రాత్రి కురిసిన వర్షంతో పాటు శుక్రవారం ఉదయం కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురియడంతో కల్లాల్లో కప్పిన టార్పాలిన్‌పై భారీగానే నీరు చేరింది. వర్షం తగ్గిన తరువాత రైతులు కల్లాల్లో నిలిచిన నీటిని బయటికి తోడి కొద్దిసేపు ఎండ రాగానే పట్టాలు తీసి మిర్చిని ఆరబోశారు.



# అన్యాక్రాంతమవుతున్న అడవి...

**- ఫారెస్టు అధికారుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు**

**వలస గొత్తికోయలతో అడవిని నరికిరిస్తున్న వైనం**



*చంద్రుగొండ, మార్చి 17 - ప్రభాతవార్త:*

ఫారెస్టు అధికారుల అండదండలతోనే పోడు భూములు నరుకుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వారి సహకారంతోనే శుక్రవారం అడవిని వలస గొత్తికోయలతో నరికించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామం ఆనుకొని ఉన్న అడవిని అదే గ్రామానికి చెందిన పలువురు హక్కు పత్రాలు వస్తున్నాయి అన్న ఆశతో అదే బీటులో పనిచేస్తున్న అధికారుల సాకారంతో మిర్చి కోతలకు వలస వచ్చిన గొత్తికోయలను కూలీలుగా పెట్టుకొని అడవిని నరికిస్తున్నారు. అటుగా వెళ్లిన పలువురు కంటపడటంతో గ్రామంలో కొందరు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న అధికారులను చూసి పారిపోయినట్లు అధికారులు తెలపడం పలు అనుమానాలకు తావిస్తుంది. గ్రామంలో పలువురు మాత్రం ఫారెస్టు అధికారులకు అంతా తెలిసే జరుగుతుందని వారికి అందించాల్సిన మూడుపులు అందడం వల్లనే వారితో బేరసారాలు ఆడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అధికారులు చేయబట్టే బెండాలపాడు గ్రామ శివారులో ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరుగా వలస వచ్చిన గొత్తికోయలు నేడు ఎర్రబోడు గ్రామంగా అడవిలో గృహాలు నిర్మించుకొని అడవులను నరుకుతూ పోడు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారుల సేహకారంతో అడవిలో పాతుకుపోయిన వలస గొత్తికోయలు తమ పనులకు అడ్డువస్తున్నారని గొత్తికోయలు ఫారెస్టు శాఖలోనే పనిచేస్తున్న కొందరి అధికారుల సహకారంతో విధి నిర్వహణలో తనకు గల్లి నుంచి ఢిల్లీ దాకా సాటి లేరని ఎన్నో ఉత్తమ అవార్డులు ప్రశంసా పత్రాలు అందుకున్న మృతుడు శ్రీనివాసరావును పక్కా ప్లాన్‌గా హత్య చేసిన ఘటన రాష్ట్ర యావత్తు తెలిసిన విషయమే ఈ ఘటన జరిగి కొన్ని నెలలు గడవకముందే ఇదే శాఖలో పనిచేస్తున్న కొందరు వసూలు చేసుకుంటూ మండలాన్ని ఏలుతున్నారు. మండలంలో అడవులను వన్యప్రాణులను రక్షించేందుకు శ్రీనివాసరావు ఎంతో కష్టపడి ఉన్నత అధికారులతో పేరు సంపాదించుకున్న శ్రీనివాసరావు అడవులు రక్షణే తన ధ్యేయంగాఅడవుల కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించి కాపాడిన ప్రభుత్వఆస్తులను ఇప్పుడు అదే శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారుల అండదండలతోనే అడవులను నరుకుతున్నట్లు మండలంలో బహిరంగంగానే ఆరోపనలు వినిపిస్తున్నాయి. శ్రీనివాసరావు మృతిపై పలు అనుమానాలు ఎదుర్కొంటున్న అధికారులను బదిలీ చేయకపోవడంతో మరింత అనుమానాలకు బలం చేకూరుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా అదే శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది తమ పై అధికారులకు ఫారెస్టులో జరుగుతున్న అక్రమ పోడు నరికివేతను వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. అసలు ఇదంతా వీళ్లకి తెలిసే జరుగుతుందని పలువురు కింద స్థాయి సిబ్బంది చరినచంచుకోవడం గమనార్హంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫారెస్టులో విధులు నిర్వహిసునతన్న అధికారులు మామూలు తీసుకొని పోడు మాఫియాకు సహకరిస్తున్న వారిపై చరనయలు తీసుకోవానలి మండల ప్రజలు కోరుతున్నారు.




# సర్వజ్ఞ విద్యార్థికి నృత్య చూడమణి అవార్డు

*ఖమ్మం విద్యావిభాగం, మార్చి 17 ప్రభాతవార్త:*



భారత్ ఆర్ట్స్ అకాడమి వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన ఉగాది, మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం వీడీవోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాల 4వ తరగతి విద్యార్థిని కె. లక్షణ్య పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనపరిచి అభినందన పత్రం, భారత్ ఆర్ట్స్ అకాడమి వారి నృత్య చూడమణి అవార్డ్‌తో పాటు పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని నృత్య పోటీల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, తమ విద్యార్థులు చదువుతో పాటు అనేక సంస్కృతి, సాంప్రదాయాలను పరిక్షించడం, చిన్నారులకు చిన్నతనం నుండే మన సంస్కృతిపై మక్కువను పెంచడంలో ఎంతో తోడ్పడుతాయని తెలిపారు. విద్యార్థులు ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహపాఠ్య, పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తున్నామని, అందువల్లనే తమ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# ఎస్‌బీఐటీలో స్వేచ్ఛ టిఎస్ ఇంటర్న్‌షిప్ పోస్టర్ ఆవిష్కరణ

**- వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు అవసరం: ఆర్జేసీ కృష్ణ**

*ఖమ్మం విద్యావిభాగం, మార్చి 17 ప్రభాతవార్త:*



ఖమ్మం ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 20 నుండి 10 రోజుల పాటు జరగనున్న స్వేచ్ఛ తెలంగాణ అగ్రిటెక్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పైతాన్, పాండాస్, అజైల్ మెథడాలజీ, ఆరెంజ్ ఎంఎల్, ఓపెన్ సీవీ, అపాచీ సూపర్ సెట్ వంటి తదితర కోర్సుల ద్వారా నూతన సాంకేతిక పద్ధతులను వినియోగించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో చీడ, పీడలను తొలగించేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలను, అవి సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి వివరించనున్నట్లు, అదేవిధంగా రైతుల పంటల సాగులో అమ్మకం సందర్భంగా సమాచారం కోసం యాప్‌ను రూపొందించి దాని ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యార్థులకు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, స్వేచ్ఛ తెలంగాణ ఎగ్జిక్యూటివ్, కళాశాల మెంబర్స్ బి. శివర, పి. నరేంద్ర, అకాడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, జె. రవీంద్రబాబు, సి.ఎస్.సి.హెచ్.ఒ.డి.ఎన్. శ్రీనివాసరావు, టి.పి.ఓ.లు ఎన్. సవిత, ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులు ధైర్యంగా ఉండాలి

**-మణుగూరు మండలంలో తడిసిన మిర్చిని పరిశీలించిన జడ్పీటీసీ పోశం నర్సింహారావు**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17: అకాలవర్షం కారణంగా నష్టపోయిన మిర్చి రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం రైతాంగాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని కొండాయిగూడెం, సాంబాయిగూడెం తదితర గ్రామాల్లో అకారవర్షం కారణంగా కల్లాల్లో తడిసిన మిర్చి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిర్చి కల్లాల్లోనే తడిసిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవ ుతున్నారన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అకాలవర్షం కారణంగా నష్టపోయిన రైతుల వివరాలను అధికారయంత్రాంగం పరిశీలించి తక్షణమే నివేధిక అందజేస్తే ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతాంగానికి అండగా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, రైతు సమన్వయకమిటీ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి, బి.చందర్‌రావు, సతీష్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు పోలీస్‌స్టేసన్‌లో ఫిర్యాదుచేసిన బీజేపీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:



ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ ముత్యం రమేష్‌ను కలిసి శుక్రవారం ఫిర్యాదు చేశారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, మండలంలోని రామానుజవరం తదితర గ్రామాల్లో ప్రధాన రహదారిపై దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై వెంటనే కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు రవీంద్రనాద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులోనే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుచేయాలి

**- మణుగూరు మండల సీపీఎం నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:



మణుగూరు కేంద్రంగానే అన్ని విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాల కోసం మణుగూరులోనే స్థలం కేటాయించి కళాశాల భవనాలు నిర్మించాలని మణుగూరు మండల సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక శ్రామికభవన్ సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు కేంద్రంగా మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలను, ట్రైబల్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలకు మణుగూరులోనే స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ స్థలాలు లేవనే సాకుతో వేరే మండలాలకు తరలిస్తే ఐక్యఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు, టీవీఎంవీ.ప్రసాద్, ఉప్పతల నర్సింహారావు, తోట పద్మ, వై.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్

కరకగూడెం,ప్రభాతవార్త: కరకగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు గొగ్గలి నర్సయ్య,సత్యవతి దంపతుల కూమార్తె రజిత వివాహ వేడుకకు తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,బీఆర్ఎస్‌పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం ముఖ్య అతిధిగా హాజరై నూతన వధువును ఆశీర్వధించారు.ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు..

## మహిళా కానిస్టేబుళ్లకు ఉత్తమసేవా పురస్కారాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:



మణుగూరు, అశ్వాపురం పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన మహిళా కానిస్టేబుళ్లకు (రిసెప్షన్) బి.ఝూన్సీరాణి, బి.నీలావతిలకు ఉత్తమసేవా పురస్కారాలను ఇటీవల హైద్రాబాద్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో అందజేసినట్లు వారు శుక్రవారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఉత్తమ సేవలు అందిస్తున్న 75మంది రిసెప్షన్ అధికారులకు డీజీపీ చేతులమీదుగా పురస్కారాలు అందజేయగా అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన మణుగూరు కానిస్టేబుల్ బి.ఝూన్సీరాణి, అశ్వాపురం కానిస్టేబుల్ బి.నీలావతిలు సేవా పురస్కారాలు అందుకున్నారు.

## అకాల వర్షంతో మిర్చికి తీరని నష్టం

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలంలో భారీ వర్షం కురిసింది.గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం మద్యహ్నాం వరకు వర్షం కురువడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై ఇళ్లలోకి నీరు చేరింది.అకాల వర్షం వల్ల వరి పంటకు మేలు జరిగినప్పటికీ మిర్చి రైతులకు మాత్రం నిరాశ మిగిలింది.ఇంకో రెండు రోజులు పాటు వానలు ఇలాగే ఉంటే తాము పండించిన మిర్చికి చేతికి రాదని ఆవేదన చెందున్నారు.అకాల వర్షానికి మిర్చి పంటకు తీరని నష్టం వాటిల్లింది.మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి సాగయ్యింది,ఈ ఏడాది మిర్చి నల్లతామర సోకి దారుణంగా దెబ్బతింది.అరకొరగా వచ్చిన దిగుబడులను కోసి కల్లాలో ఆరబెట్టిన మిర్చికి గురువారం రాత్రి కురిసిన అకాల వర్షతో నష్టపోవాల్సి వచ్చిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## గొల్లగూడెంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,మార్చి17,ప్రభాతవార్త.



మండలపరిధిలోని గొల్లగూడెం పంచాయతీలో శుక్రవారం ఆయుర్వేద వైద్యాధికారిణి జి అరుణ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ పొడియం సుజాత ప్రారంభించారు. శిబిరంలో 184మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హాజరైన వారికి ఆయుర్వేద జీవనశైలి,ఔషధాల విశిష్టతను తెలియజేసే ఆయుష్ ఆరోగ్య కరదీపికలను అందజేశారు.వాతావరణ మార్పుల ద్వారా శారీరకంగా వచ్చే వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రాజేశ్వరి, సుజాత, హెచ్‌వి రాజమ్మ,పీహెచ్ఎన్ సుందరి,ఆయుష్ స్టాఫ్ ఎంఎన్ఓ ఎం శ్రీనివాస్, ఎస్ఎన్ఓ జి రాధిక,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుపై విచారణ నిర్వహించిన డీఎస్పీ

జూలూరుపాడు, మార్చి 17 - ప్రభాతవార్త:



మండలంలోని పాపకొల్లు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్.రామారావు విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో మాట్లాడిన సంఘటనపై ఆ విద్యార్థిని తండ్రి జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించగా ఆ కీచక ఉపాధ్యాయుడిపై పోలీసులు ఫోక్సో కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఈ నేపద్యంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఆ ఉపాధ్యాయుడి ప్రవర్తనపై విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం డీఎస్పీ ఉపాధ్యాయుడు అవతారమెత్తి పదో తరగతి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జూలూరుపాడు సర్కిల్ సీఐ వసంత్‌కుమార్ ఉన్నారు.



# కన్నుల పండుగగా .. శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలు







*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం రంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తగ్రేసరుల గోవిందా.. గోవిందా.. నామస్మరణ, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య శ్రీ వెంకటేశ్వరుడు శ్రీ పద్మావతి, అలివేలు మంగలకు మాంగళ్య దారణ గావించారు. వేలాది మంది భక్తులజనుల జయజయ ధ్వనులతో ఆలయ పరిసరాలు మిన్నంటాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ ముందు భాగంలో విశాలమైన ప్రాంగణంలో భక్తజన సంద్రోహం మధ్య కన్నుల పండగ్గ తీర్చిదిద్దిన కల్యాణ పందిరిలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు-సంధ్య, ఆలయ చైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి-ఉమ, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు-స్వప్నల దంపతులు దేవదేవుడికి కన్యాదానం గావించారు. ఆలయ అర్చకుల వేద మంత్రోత్సవాలను గావించగా కల్యాణంలో జిల్లాలో చిన్న తిరుపతిగా ప్రసిద్ధ చెందిన శ్రీ బాలాజీ ఆలయ ప్రాంగణలో జరిగిన ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆలయ తిరు విధులతో పాటు పట్టణ పురవీధుల గుండా శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్టింపజేసి కోలాట భజన మండలి ప్రతినిదుల కోలాట నృత్యాలతో శోభయాత్ర నిర్వహించారు. కల్యాణోత్సవాలకు ముఖ్య అతిధులుగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరు కాగా వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కొసనం రాంరెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, మత్తుల స్వామి, తాడూరి శిరీష పరమేష్, నాయకులు ఉస్కాగుల రమేష్, సుర్కంటి కనకారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కానుగు శేఖర్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, చెవ్వగోని వెంకటేశం, కానుగుల వెంకటయ్య, మంచికంటి భాస్కర్‌గుప్తా, చిక్కా నర్సింహా, బడుగు మాణిక్యం, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, బోరెం శేఖర్‌రెడ్డి, గట్టు పవన్, గోశిక రవి, ముత్యాల మోహన్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఉష్కాగుల రమేష్, చెవ్వగోని వెంకటేశం, బొడ్డు రాజేందర్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, యానాల రాజశేఖర్‌రెడ్డి, మునుకుంట్ల జంగయ్యగౌడ్‌లతో పాటు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఐ : పల్లా వెంకట్‌రెడ్డి

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

బిజెపి మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టడం కోసం తెలంగాణ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి నెల రోజుల పాటు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజల మధ్య కులం పేరుతో, మతం పేరుతో వైశమ్యాలను రెచ్చగొడుతూ, మరో వైపు దేశంలో ప్రశ్నించే గొంతుకలు, మేధావులు, కవులు, రచయితలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలులో నిర్బందిస్తున్నారన్నారు. ఇది ప్రజా స్వామ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ ప్రబుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ జాతి సంపదను విధ్వసం చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ పేరుతో ఏప్రిల్ 14 నుంచి నెల రోజుల పాటు పాదయాత్రలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. చౌటుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో



జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఎండి.రహమాన్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, సుర్వి నర్సింహా, పొట్ట సత్యం, మంచాల జంగయ్య, పల్లె మల్లారెడ్డి, లింగస్వామి తదితరులున్నారు.

# బిజెపి తెలంగాణ ఇంచార్జీ తరుణ్ చుగ్‌ను కలిసిన గూడూరు



*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

న్యూఢిల్లీలోని బిజెపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచాఈర్జ తరుణ్ చుగ్‌ను శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పోచంపల్లి పట్టు శాలువాతో సత్కరించారు. భువనగిరి అసెంబ్లీ నియోజవకర్గంలో గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేనేతలకు ఆసు యంత్రాలు, రజకకులకు ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టేలను, నాయి బ్రాహ్మణులకు అత్యాధునిక వృత్రి యంత్రాలను, 800 మంది పేద విద్యాధికులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పించడం ద్వారా దాదాపు 280 మంది ప్రిలిమినరీ, ఈ వెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష కోసం అర్హత సాధించారని వివరించారు. అతంర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ పారిశుద్య మహిళా కార్మికులను గౌరవిస్తూ పట్టు చీరలతో సత్కరించినటుల ఆయన వివరించారు. అసెంబ్లీ నియోజవకర్గంలో వివిధ రైతుల సమస్యల గురించి హైద్రాబాద్‌కి అతి సమీపంలో ఉన్న భువనగిరి అసెంబ్లీలో ఐటి ఉద్యోగ రూపకల్పనలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని, కేసిఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఉద్యమాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపిపి సుధాకర్‌గౌడ్

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అదే విధంగా బ్రహ్మణపల్లి గ్రామంలో చెరువు వద్ద జరుగుతున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా॥సుప్రియ, మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సుర్కంటి బాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు కొలను నర్సిరెడ్డి, నాయకులు గూడూరు మహిపాల్‌రెడ్డి, యాదగిరి, వెంకటేశం, మధు, పంచాయతీ కార్యదర్శి వి.ఇందిరా, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

*మర్రిగూడ, మార్చి 17 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లపంగి రత్నం శ్రీలతల కుమారుడు కిడ్నీ, లివర్, గుండె సంబంధిత వ్యాధులతో భాదపడుతూ హైద్రాబాద్‌లోని కొత్తపేట పారమిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత రెండు రోజుల క్రితం ఆసుపత్రి వైద్య ఖర్చులకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చల్లమల కృష్ణారెడ్డి హాస్పిటల్ ఫీజు మొత్తం చెల్లించినప్పటికీ పరిస్థితి విషమించి మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లఫ ంగి వెంకటేష్, వడ్డె నరేష్, లఫంగి కృష్ణయ్య, లఫంగి అనంతం తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*మర్రిగూడ, మార్చి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 168లో 63 గుంటల భూమిని సంపూర్ణంగా అమ్ముకున్న పిట్టల లచ్చయ్య, మాడ ం పద్మలు తప్పుడు పత్రాలతో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఎమా ర్పీఎస్, సిపిఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సదరు స్థలాన్ని బాణాల కృష్ణాచారి కొనుగోలు చేయగా మాడం పద్మ తప్పుడు పత్రాలతో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. తప్పుడు పత్రాలపై క్షేత్ర స్థాయిలో బహిరంగ విచారణ జరిపి ఆక్రమణలకు పాల్పడుతున్న మాడం పద్మ, అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా సంబంధిత అధికారులు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా మా కుటుంబానికి న్యాయం చేయాలని, పోలీసులు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భాదిత కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు



*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ఆర్టీసి ప్రయాణికుల ప్రాగణంలో శుక్రవారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని ఆర్టీని ఎస్ఐ అనిల్‌కుమార్, నార్కట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వెంకటమ్మ,లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్టాండ్‌లో చిన్న పిల్లతతో ప్రయానం సాగిస్తున్న వారు పిల్లలకు పాలు పట్టడం కోసం బేబీ ఫీడింగ్ రూంను సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బేబీ ఫీడింగ్ గదిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సూపర్‌వైజర్ యాసిన్ అలీ, ఎం.ఎ.రసూల్, రామచంద్రం, శ్రీనివాస్, సురేష్ తదితరులున్నారు.

# అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టిస్తే కఠిన చర్యలతో పాటు బైండోవర్ తప్పదు : డిసిపి

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఇటీవల ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రయత్నం చేసిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాదాద్రి జోన్ డిసిపి ఎం.రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యాదాద్రిభువనగిరి జోన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఎటువంటి విగ్రహాన్ని ఆవిష్కరించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పరిమిత కాలమైన ఒక ఏడాది పాటు తహశీల్దార్ ముందు బైండోవర్ కూడా చేయబుతుందన్నారు. ప్రభుత్వ స్థలంలో విగ్రహాల ప్రతిష్టాపన అనుమతులు సంబంధిత గ్రామ పంచాతయీ అధికారికి గాని పంచాయతీ తీర్మానమునకు గానీ ఎటువంటి అర్హత లేదన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనకు అనుమతులు కేవలం జిల్లా కలెక్టర్ ఆధీనంలోనే ఉంటాయనే విషయాన్ని గమనించుకోవాలని కోరారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కోదాడ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త)

బహుజన ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. పేపర్ లీకేజీతో అన్యాయానికి గురైన నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలోని రంగా థియేటర్ ఎదురుగా ఆయన నిరసన ప్రదర్శన నిర్వహించారు. పేపర్ లీకేజి స్కామ్‌పై ప్రశ్నిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడాన్ని



ఆయన తీవ్రంగా ఖండించారు. బహుజన ఉద్యమాన్ని అణగదొక్కాలని చూస్తే అది మరింత రెట్టింపు అవుతుందని హెచ్చరించారు. ఈ స్కాంకు కారణమైన వారిని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను హౌస్ అరెస్టు నుండి విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బిఎస్పీ ఉద్యమాలు ఉధృతం అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశత్వ పాలనను గద్దె దింపాలని బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, జిల్లా కార్యదర్శి సాలె రామారావు, ఉపాధ్యక్షుడు చింతల రమేష్, ప్రధాన కార్యదర్శి కంభంపాటి శ్రావణ్‌కుమార్, ఆంథోటి జ్యోతి, వెంపటి నాగమణి, నాగమల్ల జ్యోతి, కలకొండ భరత్, నేలమర్రి శ్యాం, గొర్రె మంజుల, బోడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

మునగాల, మార్చి 17 (ప్రభాతవార్త)

దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు వెంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షల వ్యయంతో నూతనంగా మూడవ అంతస్తు గోపుర నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహర్దశ వచ్చిందని ఆయన తెలిపారు. సనాతన హిందూ



ధర్మరక్ష, పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 4805 ఆలయాలకు దూప, దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ. 6 వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటున్నదన్నారు. ప్రతి దేవాలయానికి రూ. 6 వేల చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటుందన్నారు. దీంట్లో రూ. 2 వేలు నిత్య పూజల కోసం, రూ. 4 వేలు అర్చకుల కోసం ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలకా బిందు నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ వీరమ్మ, రైతు సమితి అధ్యక్షుడు ఇ ంద్రారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ పుష్పావతి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పాలకవర్గ సభ్యులు, దేవాలయ పాలకవర్గ సభ్యులు, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పాషా, నాయకులు దస్తగిరి, వీరయ్య, ఈవో చలపతి పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)

2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే విటిజి సెట్ - 2023కు ఈ నెల 20 లోపు దరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సెట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో బిజెపికి పెరిగిన ఆదరణ

నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)

ఉమ్మడి రంగారెడ్డి - మహబూబ్‌నగర్ - హైద్రాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన ఎవిఎన్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు హర్షం ప్రకటించారు. రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరుగుతుందనడానికి ఎవిఎన్‌రెడ్డి గెలుపే నిదర్శనమన్నారు. అధికార బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల ఫలితం తగిన గుణపాఠం చెప్పిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. బిజెపికి రోజు రోజుకు గ్రామాల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి జరగబోయే ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు.

## విద్యుత్ మోటార్ ఏర్పాటుతో తొలగిన నీటి సమస్య

నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)



నడిగూడెం గ్రామ వెలుపల మంచి నీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ మోటార్ కాలిపోవడంతో కొద్ది రోజులుగా ప్రజలు తాగు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తరుచుగా మోటార్ కాలిపోతుం దడంతో పలు వీధుల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు. అయినప్పటికీ ఇబ్బందులు తీరకపోవడంతో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ 5 హెచ్‌పి కొత్త విద్యుత్ మోటార్‌ను తెప్పించి ఏర్పాటు చేయించారు. దీంతో శుక్రవారం మంచి నీటి సరఫరా పునరుద్దరణ జరిగింది. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగాయి.

## పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట: చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, మార్చి 17 (ప్రభాతవార్త)



పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో నీటి శుద్ధి కేంద్రాన్ని చాడ కిషన్‌రెడ్డి సర్పంచ్ గౌర వీరయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరును విస్మరించి నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంటు వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ యూసుఫ్, మాజీ ఎంపిటిసి వడ్లకొండ భిక్షంగౌడ్, ఉపసర్పంచ్ పదాల లింగమ్మ వెంకన్న, డైరెక్టర్ పదాల సత్తయ్య, నీటి శుద్ధి కేంద్రం నిర్వాహకులు నూతి సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



మర్రిగూడ, మార్చి 17 (ప్రభాతవార్త)

మండలంలోని ఎరగండ్లపల్లి, అజిలాపురం, వెంకేపల్లి గ్రామాల్లో గురువారం కురిసిన వడగళ్ల వర్షం, ఈదురుగాలులకు దెబ్బతిన్న వరి పొలాలు, కూరగాయల తోటలను శుక్రవారం మండల వ్యవసాయాధి కారిణి స్పందన పరిశీలించారు. మండలంలోని 173 ఎకరాల్లో వరి పంట, 85 ఎకరాల్లో పండ్లు, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. జరిగిన పంట నష్టం వివరాలను సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ సాగులో రైతులు తీసుకోవాల్సిన తెగుళ్ల నివారణ, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.




## టెన్త్ విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అసభ్య ప్రవర్తన

### పోక్సో చట్టం క్రింద కేసు నమోదు




అశ్వారావుపేట రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త):

10వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై పాఠశాల ప్రిన్సిపాల్ అసభ్య ప్రవర్తనకు పాల్పడుతుండటంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు కాబడింది. ఈ మేరకు ఎస్ఐ రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సూర్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబు పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినిపై గత 3 నెలలుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగికంగా వేధిస్తున్నాడని బాలిక తల్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ ప్రిన్సిపాల్‌పై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 19న మీ సేవ కేంద్రాల ఏర్పాటు కొరకు వ్రాత పరీక్ష

అశ్వారావుపేట రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఈనెల 19న నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వ్రాత పరీక్ష జరగనుంది. జిల్లా వ్యాప్తంగా నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటులో భాగంగా అశ్వారావుపేట మండలానికి నాలుగు మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో అశ్వారావుపేట టౌన్‌లోని భద్రాచలం రోడ్‌లో 1, మండలంలోని నారాయణపురం కాలనీ సెంటర్‌లో 1, ఊట్లపల్లి ప్రధాన రహదారిలో 1, కొత్త మామిళ్ళవారిగూడెం సెంటర్‌లో 1గా ఉన్నాయి. కాగా ఈ నాలుగు మీ సేవా కేంద్రాల కోసం 50మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఈనెల 19న కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లిలో గల శ్రీరామ చంద్ర గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వ్రాత పరీక్ష నిర్వహించనున్నారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10గంటల కల్లా పరీక్షా హాల్‌కు హాల్ టికెట్, ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావాలని కోరారు.

## కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

కోదాడ రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నటువంటి గ్రామపంచాయితీ భవనానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. 500 జనాభా కలిగిన ప్రతి గ్రామాన్ని గ్రామప ంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కెసిఆర్‌దన్నారు. నేరుగా గ్రామపంచాయితీలకే నిధులు కేటాయించి సర్పంచ్‌లే అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, జడ్పీటిసి మందలపు కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపిపి మల్లెల రాణి, ఉపసర్పంచ్ ఆదినారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు అప్పారావు, నాయకులు జగ్గయ్య, శ్రీకాంత్, రాఘవులు, వీరేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది చైర్మన్ సమావేశం

కోదాడ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త)

కోదాడ పిఏసిఎస్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ ఆవుల రామారావు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఎరువుల అమ్మకాలు, రైతుల వద్ద నుండి లోన్ల రికవరీ, హెచ్ఆర్ పాలసీపై డిసిసిబి నల్లగొండ నుండి వచ్చిన సర్క్యులర్ గురించి చర్చించారు. సర్క్యులర్‌లో ఉన్న అంశాలను సిబ్బందికి వివరించారు. హెచ్ఆర్ పాలసీ అమలైన దగ్గర నుండి సర్క్యులర్‌లో ఉన్న అంశాలను పాటించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ఈ నెల చివరి వరకు రైతుల వద్ద నుండి రావాల్సిన రుణాలను నూరు శాతం రికవరీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# రైతులు ఆదుకుంటాం... అండగా ఉంటా: ఎమ్మెల్యే రాములు నాయక్



వైరారూరల్, మార్చి17,(ప్రభాతవార్త): వైరా మండలంలో నష్టపోయిన మొక్కజొన్న పంటలను స్థానిక శాసనసభ్యులు రాములునాయక్ పరిశీలించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటానని, నష్టపోయిన పంట నష్ట వివరాలు అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వాన్ని పంపుతామని, నష్టపోయిన రైతులందరూ ఆదుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. పంట నష్ట వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలోని ఖానాపురం గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి విజయలక్ష్మితో కలిసి పంటలను పరిశీలించారు. పంట నష్టం రైతులతో మాట్లాడారు. శ్రమించి పండించిన పంట వర్షానికి దెబ్బతిందని రైతులు ఆవేదనను వివరించారు. మండలంలోని నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. వైరా మండలంలో ప్రస్తుతం యాసంగిలో 2866 ఎకరాల్లో మొక్కజొన్న పంట రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. పంటలు పరిశీలించిన అనంతరం అకాల వర్షం వలన మొక్కజొన్న పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వంతో పాటు తాను అన్నదాతలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంట వివరాలను గ్రామాల వారీగా సేకరిస్తున్నారని చెప్పారు. అధికారుల వివరాల సేకరణ పూర్తయిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం జరిగే చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. అవసరమైతే సిఎంతోను, వ్యవసాయశాఖ మంత్రితో స్వయంగా మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబురావు, మండల వ్యవసాయ అధికారి ఎస్.పవన్‌కుమార్, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



వైరా, మార్చి17,(ప్రభాతవార్త): అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన రైతు షేక్ దస్తగిరి తాను కష్టపడి పండించిన మొక్కజొన్న పంట అకాల వర్షానికి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేయగా, స్పందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు దాసరి దానియులు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు జిల్లాలో వేల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి త్వరగా అందడం లేదన్నారు. రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంటలు దెబ్బతిన్న రైతులతో వారు మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సత్యనారాయణకు ఘన నివాళి



వైరా, మార్చి17,(ప్రభాతవార్త): వైరా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గజ్జల వెంకటసత్యనారాయణ మరణించడం జరిగింది. వారి ఇంటికి వెళ్లి వారి భౌతికకాయాన్ని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం ఇప్పారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, పసుపులేటి మోహన్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మరికంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు ఉన్నారు.

## ఐ బాల్ సేకరణ



వైరా, మార్చి17,(ప్రభాతవార్త): వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గజ్జల కృష్ణమూర్తి సహకారంతో వారి తమ్ముడు గజ్జల వెంకట సత్యనారాయణ పరమపదించగా వారి కుటుంబ సభ్యులు సంప్రదించి ఖమ్మం నేత్రనిధి ద్వారా ఐ బాల్ సేకరించారు. ఈ కార్యక్రమంలో సూతకాని జైపాల్, మిట్టపల్లి సత్యంబాబు, చింతోజు నాగేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, పోలా శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూరినత, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి నాగేశ్వరరావు, గజ్జల శ్రీను, గజ్జల నర్సింహారావు, గజ్జల భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వైరా, మార్చి17,(ప్రభాతవార్త): వైరా నియోజకవర్గవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా వర్షం తుఫాన్‌తో నష్టపోయిన మొక్కజొన్న రైతులు మిర్చి, యాసంగి వరి తదితర పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని, వెంటనే ప్రభుత్వం సర్వే నిర్వహించి నష్టపరిహారం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నష్టపరిహారం అందించి ఆదుకోవా లని సిపిఎం నియోజకవర్గ ఇంచార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు




కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 17: సింగరేణి మండలం వెంకటియతండాకు చెందిన వాంకుడోతు మంగీలాల్ కుమారుడు పవన్-అలివేలు దంపతులను శుక్రవారం మండల బిఆర్ఎస్ నేతలు పెళ్లివేడుకకు హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న, బానోతు బాలునాయక్, వాంకుడోతు నరేష్, వాంకుడోతు కిష్ణ, బానోతు భాస్కర్, కుమార్, వాంకుడోతు హర్యా, ప్రేమ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుండి కొమ్ముగూడెంలో కబడ్డీ ప్రీమియర్ లీగ్-2 ప్రారంభం

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 17: సింగరేణి మండలం కొమ్ముగూడెంలో ఈనెల 20నుండి మూడు రోజుల పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ ప్రీమియర్ లీగ్-2 ప్రారంభం అవుతుందని కొమ్ముగూడెం పంచాయతీ ఆదివాసీ యూత కమిటి తెలిపారు. ఉగాది,పోలేరమ్మ ఉత్సవ సందర్భంగా కొమ్ముగూడెం పంచాయతీలో కబడ్డీ పోటీలను ఏర్పాటుచేసామని ఎంట్రీ పీజు రూ. 600 ఉంటుందని చెప్పారు. సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు డే అండ్ నైట మ్యాచ్‌లు నిర్వహిస్తారని చెప్పారు ప్రథమ బహుమతిగా రూ. 20, 016లు, ద్వితీయ బహుమతిగా రూ. 16,016లు, తృతీయ బహుమతిగా రూ. 12,016లు నగదు బహుమతి అందజేయబడుతుందని చెప్పారు. ఉమ్మడి పంచాయతీ క్రీడాకారులు ఆ పంచాయతీలోనే ఆడాలని టీం సభ్యులు తప్పనిసరిగా ఆధార కార్డు తీసుకుని రావాలని తెలిపారు. క్రీడాకారులు మత్తు పదార్థాలు తీసుకుని క్రీడలలో పాల్గొనరాదని క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఎంట్రీలను పంపే వారు కల్తీ లక్ష్మణ్ 9989 657546, ముక్తి రామ్ 6302 9497 07 , కల్తీ కిరణ్, ముక్తి అంజిలను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న



వైరారూరల్, మార్చి17,(ప్రభాతవార్త): వైరా మండలంలో గురువారం సాయంత్రం బలమైన గాలులతో కష్టపడి వేల రూపాయలు వెచ్చించి పండించినా చివరకు పంట చేతికి వచ్చే సమయానికి ఒక్కసారిగా కురిసిన అకాల వర్షంతో మొక్కజొన్న పంటలు నేలమట్టం కావడంతో పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. కంట కన్నీరే మిగిలిందని వాపోయారు. అకాలంగా వచ్చిన వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది. ఆరుకాలం కష్టించి పంటలను సాగు చేస్తున్న రైతులకు అకాల వర్షం పిడుగుపాటుగా మారింది. ఈ వర్షంతో అన్నదాత తీవ్రంగా నష్టపోయారు. పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వైరా మండలంలో తాటిపూడి, లింగన్నపాలెం, జింకలగూడెం, రెబ్బవరం, పాలడుగు, వల్లాపురం, గరికపాడు, లింగన్నపాలెం గ్రామాల్లో మనలోని పలు గ్రామాలు రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న నేలమట్టమైంది. అంతేకాకుండా దాచాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ వేల్పుల శౌరి ఇంటి వద్ద ట్రాక్టర్ రేకులు షెడ్‌పై భారీ వృక్షం పడి రేకులు షెడ్ కూలిపోయింది. మొక్కజొన్న కంకుల దశలో ఉన్న సమయంలో ఈదురుగాలితో కూడిన వర్షానికి పంట మొత్తం నేలకొరకడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతుల పాలిట శాపంగా మారిన అకాల వర్షం



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

అకాల వర్షం రైతుల పాలిట శాపంగా తయారైంది. గురువారం, శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంట చేతికొచ్చే దశలో అకాల వర్షంతో రైతులు పండించిన పంట నేలరాలింది. అన్నారుగూడెంలో పలువురు రైతులు పండించిన మొక్కజొన్న కళ్ళముందే నేల రాలటంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ మేరకు ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎఈఓ హసీనా పంటలను పరిశీలించారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి...

అకాల వర్షానికి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజేపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు డిమాండ్ చేశారు. మండలంలో 500 ఎకరాలకు పైగా మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చిన్ని కృష్ణ, వెంకట్, స్థానిక రైతులు మల్లేడి రామారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, పూనాటి వెంకటేశ్వర్లు, గణేషుల ఆనంద్‌రావు, సాయిన్ని నాగేశ్వరరావు, మారెళ్ళ కోటేశ్వరరావు, రాయపాటి నరసింహారావు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళాకు విశేష స్పందన



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల బస్‌పాస్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆర్టీసి అధికారి రాయప్ప మాట్లాడుతూ ఆర్టీసి వారు అందించే రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసి బస్సులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ, బొగ్గుల రామకృష్ణారెడ్డి, పంచాయితీ సెక్రటరి కటికి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. శివరాజు, ఆర్టీసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ప్రణాళికను సిద్ధం చేసిన అధికారులు



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళికను సమర్ధవంతంగా చేపట్టడం కోసం సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాబోయే సంవత్సరంలో చేపట్టే పనులను వివిధ విభాగాల అధికారులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, పిఆర్ ఎఈ అశోక్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏపిఎం శ్రీనివాసరావు, ఏపిఓ కోటయ్య, సర్పంచ్ శీలం కోటారెడ్డి, ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం గం. 2.00లకు నిర్వహించే సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

తుఫాన్‌కు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో శీలం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతులు పెట్టుబడి మొత్తం పూర్తి స్థాయిలో పెట్టి పంట చేతికందే దశలో అకాల వర్షం వలన మామిడి, మొక్కజొన్న రైతులకు తీవ్రంగా నష్టపోయారని, వెంటనే ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో టిడిపి సంబరాలు

తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోట్ల టిడిపి ఎమ్మెల్సి స్థానాలు కైవసం చేసుకోవటం పట్ల శుక్రవారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక టిడిపి దిమ్మె వద్ద, రింగ్ రోడ్ సెంటర్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో నాసగోని సురేష్, కొమ్మినేని, కొమ్మినేని నరసింహారావు, సరికొండ శ్రీనివాసంరాజు, కొమ్మినేని రాము, మొక్కా కృష్ణార్జున్, కొమ్మినేని నరసింహారావు, సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు నిర్మించుకున్న హక్కు పట్టాలు

**-58,59 జీవోల పేదలకు వరం**

**-పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర**



సత్తుపల్లి, ప్రభాతవార్త :

ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు అక్రమించుకుని ఇళ్లు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 58,59 జీవోలు ద్వారా హక్కు పట్టాలు కల్పింస్తుందని ఎమ్మెల్యే సండ్రా వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని మధురి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్రా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం 58,59జీవోలను ప్రభుత్వం జారీ చేసి 125 గజ్జల విస్తిరణంలో నిర్మాణం వారికి ఇళ్ల స్థలాల పట్టాలను ప్రభుత్వం భూ క్రమబద్దికరణ కింద పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మరియు కలి స్థలాలలో ఇళ్లు నిర్మించుకుని ఏవిధమైన హక్కులు లేకుండా నివసిస్తున్న వారికి ఈ పై జీవోలు వారికి హక్కు కలిపించినట్లు అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రా తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ జీవోల ద్వారా సత్తుపల్లి మండలంలో 346 మందికి, ఎంసూరులో 311 మందికి, కల్లూరులో 34 మందికి, పెనుబెల్లిలో 67 మందికి, తల్లాడలో 34 మందికి పై జీవోల ద్వారా నియోజకవర్గంలో 792 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి వారికి ఇంటి హక్కులు కల్పింనట్లు ఎమ్మెల్యే సండ్రా చెప్పారు. సత్తుపల్లి మండలంలో అత్యదికంగా 58 జీవోద్వారా 289 మందికి ఫ్రీగా సౌకర్యాం కల్పించగా, 59 జీవో ద్వారా 57 మంది మార్కెట్ వాల్యు ద్వారా కోటి 70 లక్షల రూపాయాలు ప్రభుత్వనికి చెల్లించడం జరిగింది. ఈ జీవో ద్వారా అత్యదికంగా లబ్ధిపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమమహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కోసంపుడి మహేష్, ఆర్‌డిఓ సిహెచ్.సూర్యనారాయణ, తహసిల్దార్ టి.శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సుబాషిని, ఆత్మ చైర్మన్ వర్మ వాసు, కౌన్సిలర్లు మట్ట ప్రసాద్, ఇరపనేని రాదిక బాబి, షేక్ చంద్ పాషా, ప్రవీణ్, అనిల్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే.రఫీ, మల్లూరు అంకమ రాజు, బిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లపునేని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## సురక్షిత ప్రయాణం కోసం ఆర్టిసిని ఆదరించండి



కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త

సురక్షిత ప్రయాణం కోసం ప్రజలు ఆర్టిసిను ఆదరించాలని మధిర డిపో ఆర్టిసి మేనేజర్ ఎస్. దేవదానం కోరారు. ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చాలా ప్రమాదకరం అని, ఆర్టిసి బస్సులలో ప్రయాణం సురక్షితంగా, సుఖవంతంగా ఉంటుందని వివరించారు. టీఎస్ ఆర్టిసి వారు తమ బస్సులలో 10వ తరగతి వరకు ఆడపిల్లలకు, 12 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తుందని, నెలవారీ సీజన్ టిక్కెట్లు కూడా ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. వివాహ శుభకార్యాలకు బస్‌లను బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ జూన్ 30 వరకు ఉంటుందని వివరించారు. ఎఫ్24 టికెట్‌తో ఫ్యామిలీ మొత్తం ఒక రోజంతా హైద్రాబాద్ సిటీ మొత్తం హాయిగా తిరగొచ్చని తెలిపారు. ప్రజలందరూ ఆటోలలో ప్రయాణాన్ని వదిలిపెట్టి కేవలం ఆర్టిసి బస్సులలో ప్రయాణించి, ఆర్టిసిని లాభాల బాటలో నడిపించాలన్నారు. ఆర్టిసి మీది.. మాది.. మనందరిది.. ఆర్టిసిను కాపాడుకునే బాధ్యత మనం దరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవి. రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పెనుబల్లి, మార్చి 17, ప్రభాతవార్త

మార్చి 17 నుండి 29వ తేదీ వరకు సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జరిగే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెనుబల్లిలో చలమాల సూర్యనారాయణ భవనంలో శుక్రవారం గాయం తిరుపతిరావు అధ్యక్షతన సిపిఎం జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలమాల మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, లౌకిక వాదులు, మేధావులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 21వ తేదీన తల్లాడ సెంటర్లో జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు, నల్లమల అరుణ్ ప్రతాప్, సింగిశాల ప్రసాద్, మేకల బాజి, చీపు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఎం. ప్రసాద్, శివ, మిద్దే కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నష్టాన్ని మిగిల్చిన వర్షం
### - పిడుగుపాటుకు ఎనిమిది గొర్రెలు మృతి





తిరుమలాయపాలెం, మార్చి 17 ప్రభాతవార్త:
మండల పరిధిలోని పలు గ్రామాల్లో అకాల వర్షం నష్టాన్ని మిగిల్చింది. గురువారం సాయంత్రం నుండి మొదలైన వర్షం శుక్రవారం ఉదయం వరకు కురవడంతో రైతులు కల్లాల్లో ఉన్న మిర్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను వర్షం రావడంతో పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన కూరపాటి పుల్లయ్య శాంతినగర్ చెందిన గోపి, దేశి లక్ష్మణ్‌లు గత రెండు రోజుల నుండి తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో గొర్రెలు, మేకలను మేపుకుంటూ ఇక్కడే ఉంటుండగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ఒక్కసారిగా గొర్రెలపై పడడంతో ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయని, వీటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.




## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:
కంటి వెలుగు శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. నేలకొండపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వజ్జ రమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి పైసా ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం కంటి పరీక్షలు చేయిస్తోందని ఆమె చెప్పారు. అవసరమైన వారందరికి కళ్ళజోళ్ళు, మందులు, ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంవోవో డాక్టర్ ప్రవీణ, పిహెచ్ఎన్ చావ దుర్గ, హెచ ఇవోలు చంద్రశేఖర్, వీరన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు, మండల బిఆర్ఎస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు, పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్పీ అక్రమ అరెస్ట్‌ను ఖండించండి

### - బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక

ఖమ్మం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:
డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్ట్‌ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బహుజన వాదులు ఖండించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిసారిగా తెలంగాణాలో విడుదలైన గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో మౌఖిక పరీక్ష లేకుండాలనే నియామకం చేస్తున్నామని ప్రకటించారని, సమధానాలు కూడా చెప్పలేని వారు సైతం ఉద్యోగం పొందే అవకాశం వెసులుబాటు కల్పించారంటే కుట్ర ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆరోపించారు. పేపర్ లీకేజీ సూత్రధారులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని, అందరికీ న్యాయం జరగాలంటే వెంటనే నూతన కమిటీని నియమించాలన్నారు. నిరుద్యోగులకు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే వరకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉండడం కోసమే ప్రభుత్వం ఇదంతా చేస్తుందని తెలిపారు. 30 లక్షల నిరుద్యోగుల పక్షాన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అమరణ నిరాహార దీక్ష చేస్తానని సంచలన నిర్ణయం ప్రకటించారని, నిరుద్యోగ యువత ఒక్కసారి ఆలోచించి ఆయన నిర్ణయాన్ని ఆలోచించాలని అన్నారు.



## ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలి



నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందచేయాలని వైద్యశాఖ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు. శుక్రవారం కొత్తకొత్తూరు, బైరవునిపల్లి గ్రామాలలోని కంటి వెలుగు శిభిరాలను ఆయన సందర్శించారు. ప్రతి టేబుల్‌ను ఆయన తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ఎంపిడివో కే.జమలారెడ్డి, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంవోవో డాక్టర్ ప్రవీణ, పిహెచ్ఎన్ చావ దుర్గ, హెచ ఇవోలు చంద్రశేఖర్, వీరన్న, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## పూజారి శర్మ కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్‌రెడ్డి



కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం పూజారి బాచిమంచి పుల్లయ్య శర్మ తండ్రి మరణించిన వార్తను తెలుసుకుని శుక్రవారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పరామర్శించారు.మనోధైర్యాన్ని కల్పించి రామ్‌రెడ్డి కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు కమటం వెంకటేశ్వర్లు, కమటం వీరయ్య, రాయల విజయ్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :
అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 2రోజుల పాటు వడగల్లు, ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు వేలాది ఎకరాలలో రైతులు వేసిన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని మొక్కజొన్న పంట ఈదురుగాలులకు నేలమట్టమైందన్నారు.మిర్చి పంట దెబ్బతిని కళ్ళల్లో ఉన్న ఎండుమిర్చి పూర్తిగా తడిసి ముద్దయి కొట్టుకొని పోయిందని, పశువులు మేకలు మరణించడం జరిగిందని తెలిపారు.విద్యుత్ అంతరాయం కలిగి స్తంభాలు విరిగిపోయిన గత 2సంవత్సరాల నుండి రైతులు వేసిన రకరకాల పంటలకు రకరకాల తెగుళ్ల వైరస్ సోకి సరైన పంటలు పండక పండించిన పంటలకు ఎంఎస్‌పి గిట్టుబాటు ధరలు లేక చేసిన అప్పులు తీరక రైతాంగం మొత్తం తీవ్ర ఇబ్బందులలో కూరుకొని పోయి సతమతమౌతున్నదని అన్నారు.పంట నష్టం సర్వే చేసి

# సమాజహితం కోసం పుస్తకాలు దానం చేయాలి

మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి17,ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి గ్రంథసేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మేధావులు, పుస్తకప్రియులు, రచయితలు, కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు, ఉపాధ్యాయులు విద్యావంతుల సమాజహితం కోసం పుస్తకాలను విరాళంగా ఇవ్వాలని అన్నారు. తమ వద్ద ఉన్న పుస్తకాలను ర్యాక్‌లలో పరిమితం కాకుండా జిల్లాలో ఉన్న 14గ్రంథాలయాలకు పుస్తకదానం చేసి భావితరాలకు ఉపయోగపడాలని నవీన్‌రావు కోరారు. ఎన్నో అమూల్యమైన అద్భుతపుస్తకాలు చిత్తుకాగితాల్లా మారి బజారులో మిఠాయిపొట్లాలు కట్టుకోవడం, చెత్తకుప్పల్లో పడవేయడం, మరికొన్ని చోట్ల విలువైన పుస్తకాలు చెదలుపట్టి పనికిరాని స్థితికి చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు మీ గుర్తుగా అందజేసేందుకు గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు నవీన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు విజ్ఞానాన్ని అందించే విలువైన పుస్తకాలు జిల్లాలో ఆయా గ్రంథాలయాలకు బహుకరించి గ్రంథాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లావాసులను గుడిపూడి నవీన్‌రావు కోరారు.



## ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలి

డోర్నకల్,మార్చి17,ప్రభాతవార్త:
గర్భిణీలు, చిన్నారులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని బొడ్రాయితండ గ్రామసర్పంచ్ తేజావత్ గమ్మిరాజునాయక్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీల ఆధ్వర్యంలో మహిళా శిశుమాసోత్సవాలను నిర్వహించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా మహిళల, నవజాత శిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతుందన్నారు. గర్భిణీలకు, శిశువులకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు రోగనిరోధక శక్తి పెంపొందించడంలో అంగన్వాడీలు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు.

# పొంగులేటి వైపు బిఆర్ఎస్‌లో ఒక వర్గం చూపు

**-దుమ్ముగూడెంలో భారీగా గండి పడనున్న బిఆర్ఎస్ ఓటు బ్యాంకు**
**-భద్రాచలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లనున్న అభిమానులు**
**-ఇప్పటికే గ్రామాలలో పర్యటించిన పొంగులేటి వర్గీయులు**
**-దుమ్ముగూడెం మండలం నుండి సుమారు 3వేల మంది తరలివెళ్ళే అవకాశం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీలోని ఒక వర్గం పొంగులేటి నాయకత్వానికి మద్దతు పలుకుతూ పొంగులేటి అనుచరుడుగా ఉన్న తెల్లం వెంకట్రావుతో వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది. ఈ నెల 19వ తేదీన భద్రాచలంలో జరిగే పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి దుమ్ముగూడెం మండలం నుండి పొంగులేటి అభిమానులు బిఆర్ఎస్ పార్టీలోని ఒక వర్గం నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళనున్నట్లు తెలిసింది. మండలంలోని బిఆర్ఎస్ పార్టీలో జరిగే అంతర్గత పోరుతో ఒకవర్గం పొంగులేటి వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై ద్వితీయ శ్రేణి క్యాడర్ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మండలంలోని వివిధ పార్టీలో ఉన్న కార్యకర్తలు పొంగులేటితో వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. మండలంలోని ఎక్కువ శాతం బిఆర్ఎస్ పార్టీ నుండే పొంగులేటి, తెల్లం వెంకట్రావుతో వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. మండలంలోని అతిపెద్ద పార్టీగా అవతరించిన బిఆర్ఎస్ పార్టీలో చీలిక తప్పదనే భావన వినిపిస్తుంది. ఒకవేళ అదే జరిగితే బిఆర్ఎస్ పార్టీకి దుమ్ముగూడెం మండలంలో భారీగా నష్టం వాటిల్లనుంది. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఈ నెల 19న భద్రాచలంలో జరిగే పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి ఎవరెవరు హాజరవుతారనే ఆ పార్టీ నాయకత్వం వేచి చూస్తుంది. ఇటీవల పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుమ్ము గూడెం మండలంలో పర్యటించి వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయాన్ని తన సొంత డబ్బును అందించిన సంగతి తెలిసిందే. ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుని గత రెండు, మూడు రోజులుగా డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలో పర్యటిస్తూ క్యాడర్‌ను తనతో ఉండమని, గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరుతారనే అనుమానాలు కొంతమంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలో ఉంది. బిజేపీలో చేరితే ఉపయోగం ఉండదని, పొంగులేటి తీసుకునే నిర్ణయం కోసం వేచి చూద్దామనే దోరణిలో కొంతమంది నాయకులు ఉన్నారు. వీరితో పాటు పలువురు గిరిజన సంఘ నాయకులతో కూడా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెల్లం వెంకట్రావులు చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఆదివారం భద్రాచలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి దుమ్ముగూడెం మండలం నుండి వెళ్ళే నాయకులు, కార్యకర్తలను బట్టి మండలంలో బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఉంటుంది

# జిల్లా కేంద్రంలో భారీ వర్షం

**- దుమ్ముగూడెంలో అత్యధికంగా 45.5, చర్లలో అత్యల్పంగా 1.2 మిల్లీమీటర్లు వర్షం**



**కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త:**
జిల్లాకేంద్రమైన కొత్తగూడెంలో శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం చర్ల సరిహద్దును ఆనుకొని ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జగదల్పూర్‌కు 65 కిలో మీటర్లు, తెలంగాణలోని భద్రాచలానికి 120 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్ ప్రభావంతో కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో కూడా వర్షం కురిసింది. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో భారీ వర్షంకురియడంతో కొద్ది సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**- జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షపాతం వివరాలిలా ఉన్నాయి...**

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 307.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున 18.1 మిల్లీమీటర్ల వర్షం పడింది. దుమ్ముగూడెంలో అత్యధికంగా 45.5, బూర్గంపాడులో 44.4, భద్రాచలంలో 37.6, అశ్వాపురంలో 34.6, గుండాలలో 27.4, జూలూరుపాడులో 26.6, చంద్రుగొండలో 20.8, కొత్తగూడెంలో 18.2, దమ్మపేటలో 15.4, పాల్వంచలో 8.8, మణుగూరులో 6.8, ఇల్లెందులో 6.0, ములకలపల్లిలో 5.2, టేకులపల్లిలో 4.0, అశ్వారావుపేటలో 2.2, పినపాకలో 1.8, చర్లలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమెదైంది.



## అకాల వర్షం.. మొక్కజొన్న రైతులకు నష్టం



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 17**
రెక్కలు ముక్కలు చేసుకుని ఎన్నో ఆశలతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలపై వరుణదేవుడు రైతన్నల ఆశలపై నీళ్లు చల్లాడు. సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి పంటలు తడిసి ముద్దయి భారీ నష్టాన్ని కలిగించాయి. గురు వారం సాయంత్రం, శుక్రవారం ఉదయం ఒకే సారి ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో ఆరబెట్టిన మొక్కజొన్నలు పోగుచేసే సమయం కూడా లేకపోవడంతో తడిసి ముద్దయ్యాయి. సింగరేణి మండలం మాదారంకు చెందిన బాగం వెంకట అప్పారావు 4 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేయగా 150 క్వింటాళ్లకు పైగా మొక్కజొన్నలు చేను వద్ద ఆరబెట్టారు ఈ క్రమంలో కల్లాంపైనే మొక్కజొన్న తడిసి ముద్దయి ఆరబెట్టిన పట్టాలపై వరదనీరు నిలిచింది. బాధిత రైతు వెంకట అప్పారావు మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పండించిన పంట కళ్లముందే పూర్తిగా తడవటంతో మార్కెట్ ధర పలకదని ఆందోళన వ్యక్తం చేసారు. తాను ఒకవైపు కోతుల నుండి పంటను రక్షించటానికి ముగ్గురు వ్యక్తులను నెలవారి వేతనం అందజేసి పంటను పండించానని ఈ అకాలవర్షం భారీ నష్టాన్ని చేకూర్చిందని ఆవేదన వ్యక్తం చేసారు ఇకపోతే పలు ప్రాంతాలలో ఆరబెట్టిన మిర్చి వర్షానికి తడిసింది. కాగా మామిడి తోటలకు అంతంత మాత్రంగా కాసిన కాయలు ఈ వర్షాలకు మందువ్యాధి సోకే అవకాశం ఉందని రైతులు తెలిపారు. బాదిత ప్రాంతాలలో అధికారులు పర్యటించి నష్ట పరిహారం అందజేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



## మాతృ మరణాలను నివారించాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, మార్చి 17 ప్రభాతవార్త:**
జిల్లాలో మాతృ మరణాలను నివారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులకు సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2022 నుండి నేటి వరకు 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఇందులో 7 మరణాలు ప్రసవ సమయంలో సంబంధ కారణాలు ఉండగా, మిగతా 4 మరణాలు ఇతర కారణాలతో జరిగినట్లు ఆయన తెలిపారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ సరైన సమయంలో వైద్యం అందిస్తూ తీసుకోవాల్సిన పోషకాహారంపై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం 45 రోజులు ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలని, తల్లిపాలు సరిగ్గా రాని వారికి, మాతృమరణాలు జరిగిన శిశువులకు బ్యాంకు నుండి తల్లిపాలు పొందేలా అవగాహన చేయాలని సూచించారు. ఈడీడీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్లాలని, ఏఎన్సీ పరీక్షలు జరిగేలా చూడాలని, సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. కేటాయించిన విధులు సక్రమంగా చేపట్టని వైద్యాధికారి నుండి వివరణకు ఆదేశించాలని, ఏఎన్ఎం, ఆశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, జిల్లావైద్యారోగ్య అధికారిణి డాక్టర్ బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, గైనకాలజీ హెచ్ఓడీ కృప ఉషశ్రీ, మమత వైద్య కళాశాల గైనకాలజీ హెచ్ఓడీ డాక్టర్ విజయశ్రీ, ఫోగేసీ బాధ్యులు డాక్టర్ రెహానాబేగం, ప్రాజెక్ట్ అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క హాత్ సే హాత్ జోడో పీపుల్స్ మార్చ్‌లో పాల్గొన్న నాగా సీతారాములు

**కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త:**



రాహుల్‌గాంధీ జోడో యాత్ర సందేశాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని సీఎల్‌పీ నాయకులు భట్టి విక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్ జోడో పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి గ్రామంలో మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమై, ఇచ్చోడ బహిరంగ సభలో అశేష ప్రజానీకం మధ్య మాట్లాడిన ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, నదీమ్ జావెద్, హనుమంతరావు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో నాగా సీతారాములు పాల్గొని మద్దతుగా పాదయాత్ర చేశారు.